శ్రీ సుబ్బారాయశాస్త్రులవారికిఁ బ్రాథమికశిష్యులును మ
వైయాకరణులును శ్రీ శ్రీ శ్రీ పీఠికాపురసంస్థాన విద్వాంసులును న
బ్ర.శ్రీ వేదుల సూర్యనారాయణశాస్త్రులుగారి ప్రోత్సాహవిశేషంబు
దత్ప్రశిష్యులగు బ్ర.శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రులుగారు త
విద్యాప్రపితామహులగు శ్రీ సుబ్బారాయశాస్త్రులుగారి జీవితచరిత్ర
త్మకమగు "రాయఁడుశాస్త్రి యశశ్చంద్రిక" యను నీగ్రంథము
సుమారు 250 పద్యములతో నతిసరసముగా రచించిరి. వారిగు
భక్తియుఁ గవితయు మాధ్వీకమృద్వీకములవలె సరససంగతినొం
యత్యంతాస్వాదనీయము లగుచున్నవి. వారికవిత ప్రాచీనమహాకవు
కవితాశైలి నణుమాత్రము నతిక్రమింపక చక్కని పోకడలను జూ
చున్నది. అందు సహృదయులకు విచ్ఛిత్తివిశేషము నొదవింపని పద
మొక్కటియైనను గానరాదు. వారిభక్తిరసభావన యంతయు వా
పద్యములయందుఁ బొంగి పొరలుచున్నది. గురుభక్తిప్రదర్శనము
శిష్యసామాన్యమునకు వారు మార్గదర్శకులై ధన్యజీవనులైరి. అ
ప్రశంసనీయమగు నిట్టి గ్రంథరాజమును శ్రీవారిపాదపూజోపహా
ముగ సమర్పించి యీ మహోత్సవమునకు వన్నెదెచ్చిన గ్రంథకర్త
కును వారికిఁ దఁ ప్రోత్సాహ మొసఁగిన వారివిద్యాపితామహులగు
శ్రీ వేదుల సూర్యనారాయణశాస్త్రులుగారికిని సమ్మానసంఘపక్షమున
కృతజ్ఞతాపూర్వకవందనముల నర్పించుచున్నాను.

"ఉత్సవేషు మహోదయః" అనునట్లు సంస్కృతాంధ్రాది గ్రం
థములకు ముద్రాపకులును, ప్రకాశకులును, సుప్రసిద్ధదేశసేవాధురం
ధరులును నగు బ్ర.శ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రులుగారు ముద్రణాది
వ్యయభారమునంతను స్వయముగ వహించి యీగ్రంథరత్నమును
స్వీయముద్రణాలయమున ముద్రింపించి యీసమ్మానసంఘమున నుత్తమ
సభ్యులై తమ యసాధారణదేశసేవాతత్పరతను విద్యాపక్షపాతమును
జక్కఁగ వెల్లడించి మాసంతోషమును ద్విగుణితముగాఁ జేసిరి. వారు
ముందుగా నొసంగిన వాగ్దానమే యీయుద్యమమునకు మహాప్రోత్సా
హము నొసంగి మమ్ములను గృతార్థులను గావించినది. మనదేశమున
నెల్లెడల నల్లుకొనిన యజ్ఞానతిమిరమును నిర్మూలించి జ్ఞానభాస్కరు నుద
యింపఁజేయుటకు గ్రంథప్రకటనరూపమున వారింట నాభిజనముగాఁ

ప్రవర్తిల్లిన మహాసత్త్రయాగమున కియ్యది యిష్టికల్పము. శ్రీసుబ్బారాయశాస్త్రులుగారు నిరంతరశాస్త్రాధ్యాపన తపోబలముచేతను, శ్రీ వావిళ్లవారు నిరంతరగ్రంథప్రకటనమహాయోగదీక్షచేతను విద్యాప్రపంచమును సూర్యచంద్రులై ప్రకాశింపఁజేయుచున్నారనుట సత్యేతరము గానేరదు. శ్రీ వేంకటేశ్వరశాస్త్రులుగారి సత్కార్యపక్షపాతము విద్యాభిమానము నితఃపూర్వమే స్తుతిసీమను దాటినవి. చంద్రునకు సుధానివేదనమన్నట్లు నీసమ్మానసంఘపక్షమున నాకృతజ్ఞతాపూర్వకవందనములను వారి కర్పించుచుఁ బరాత్పరుఁడగు భగవంతుని వారి యాశాస్యసంపదను బ్రసాదింపఁ బ్రార్థించుచున్నాను.

ఇట్లు,

వా సా అన్నప్ప శాస్త్రి,
కార్యదర్శి,
షష్టిపూర్తి సమ్మానసంఘము.

రాజమండ్రి.
20-4-1935.

శ్రీగురుభ్యో నమః.

శ్రీ రాయఁడుశాస్త్రియశశ్చంద్రిక.



శా. శ్రీవాణీలలితాంబికాప్రభుఁడు జగచ్ఛ్రేణీగురుం డాత్మవి
ద్యావారాశి త్రిమూర్తిరూపుఁడగు మేధాదక్షిణామూర్తి తా
తావంశాబ్ధికళానిధిన్ జయవిహర్తన్ సుబ్బరాట్ఛాస్త్రివి
ద్యావాగీశు గురుప్రసాదజనితఖ్యాతిన్ సదా ప్రోచుతన్. 1

ఉ. భానుఁ డనామయం బొసఁగ వారిజసూతి చిరాయువీయ శ్రీ
జాని సమస్తవైభవవిశాలు నొనర్ప రసజ్ఞ శారదో
ద్యానముగాఁగ శిష్యజనతామరరత్నము సుబ్బరాయవి
ద్యానిధి వ్యాకృతిశ్రుతిపతంజలి రంజిలుతన్ సపుత్త్రుఁడై. 2

సీ. ఎవ్వానినాభి శ్రుతీందుముఖీకేళి
సౌధమై నలువకు జన్మగృహమొ
యెవ్వానిపృథువక్షమిందిరాసుందరి
తాండవించెడి రంగమండపంబొ
యెవ్వానిశిష్యత్వవృత్తి సాందీపని
చిఱుతపానికి సంజీవనంబొ
యెవ్వానికరుణ యీరేడుజగంబులు
వర్ధిల్లఁ జొలుకారు వానజల్లొ
తే. అట్టి విజయపురీనగరాధ్యక్షుఁడైన
విజయగోపాలమూర్తి యొసంగు గాత
మున మహామహోపాధ్యాయభూరిబిరుద
కలితు శ్రీసుబ్బరాట్సుధీతిలకుఁ బ్రోచు. 3

సీ. సురరాజు పాదదాసుఁడుగాఁగ వైకుంఠ
పురరాజు భక్తిఁ జామరము వీవ

నగరాజు చాపమై నమ్రతఁ గొలువఁ బ
న్నగరా జఖిలభూషణములు గాఁగ
గణరాజపత్యార్థకత వహింపఁ బ్రమథ
గణరాజరాజి కింకరతఁ బూన
సుఖరాజు ధ్వజప్రయోజనంబున మించ
యక్షరా జాప్తుఁడై యండనుండ

తే. రాజమౌళిత్వ మిటుల సార్థకతఁ జెంద
విజయనగరిఁ జిరంబుగా వెలసినట్టి
రామలింగేశ్వరుఁడు సుబ్బరాణ్మనీషి
రాజమౌళి నైశ్వర్యవిభ్రాజిఁ జేయు.

సీ. పద్మాలయాకృతిఁ బరిఢవిల్లుచు హరి
కేదేవి విభుశక్తి నిరవుకొల్పు
నలపరాపశ్యంతు లన మధ్యమావైఖ
రు లన నేదేవి వాగ్రూప మెసఁగుఁ
బరమశివునకు బదస్పృంపనానన్యుఁ డౌ
నేదేవి సహవాస మింపు నొడయ
నఖిలలోకాళులం దధికారరూపయై
యేదేవి బ్రహ్మాండ మెల్ల నేలు

తే. శక్తిశబ్దాభిధేయవిశ్వమున నేక
రీతి నేదేవి వెలుఁగు నాత్రిపురసుంద
రీమహాదేవి కరుణార్ద్రదృష్టిఁ గాంచు
సుబ్బరాయసుధీచంద్రు సుగుణసాంద్రు.

చ. గురు లయి తల్లిదండ్రు లయి కోర్కు లొసంగెడు కల్పకంబులై
పరగు నుమామహేశులసహ్యలకున్ ద్విశకంబు చాలమిన్
గరము ముఖంబునన్ మఱియొకండు ధరించి భజించుదేవరన్
గురుచరణార్చనోత్సుకునకున్ నను బోధక మ్రొక్కఁజెల్లదే.

ఉ. అమ్మరొ మత్కృతిం బ్రసనాంచలసీమ వసించి సర్వశా
స్త్రమ్ము లుపన్యసించెడివిచక్షణుఁ జేసినచుట్టమౌటఁ జి
త్తమ్మున నిన్ను నెంతుఁ గవితాఘణిశిక్ష రసవద్వచోవిగుం
ఫమ్ముల నిచ్చి దేశికుల మన్ననఁ గాంచఁగఁ జేయు భారతీ.

మ. సారిదిఁ బ్రొక్కెద మర్త్యలోకపతితీర్షువ్యాకృతిస్వర్ణదీ
ఝరముం బూన శివోత్తమాంగమయి తౌషారాచలంబై ఫణా
ధరలోకంబయి తేజరిల్లిన మునీంద్రశ్రేష్ఠులఁ బాణినిన్
వరరుచ్యాహ్వయునిం బతంజలి వచోనైపుణ్యపుణ్యార్థినై. 8

మ. కలముం జేతను బూని పద్యమని గోకాసంతయుఁ వ్రాయఁగాఁ
దలపుం జెందిన ముందు మ్రొక్కవలెఁ గాదా సంస్కృతాంధ్రమ్ములన్
గలమర్మంబుల నాకుఁ జెప్పి కవితానైపుణ్యముం గూర్చు చా
వలి లక్ష్మీనరసింహశాస్త్రి గురుదేవస్వామికిన్ భక్తితో. 9

శా. తర్కవ్యాకృతిపారదృశ్వ నిఖిలాంధ్రజ్యోతిషాంగ్లోక్తిసం
పన్నుల్ సూర్యబుధేంద్రశిష్యమణి దర్భావంశ్య సర్వేశవి
ద్వార్యుల్ వ్యాకరణోపదేశికు ద్వితీయానంతు నెంతున్ శుభో
దర్కత్వంబుఁ గృతజ్ఞతన్ బడసి మత్కావ్యంబు రంజిల్లఁగన్. 10

శా. సుమనోగుంఫితసూత్రముల్ బరిమళించుంగాదె యంచున్ నసున్
సుమనశ్శేఖర సుబ్బరాడ్బుధయశశ్శోభిప్రబంధప్రణే
తృమహాస్థాన మొసంగి ధన్యుని నొనర్చెన్ బ్రేమ నేదేశికో
త్తముఁడా సూర్యబుధేంద్రుపాదములఁ జిత్తంబందు హత్తించెదన్. 11

క. ప్రాచీనార్వాచీన స,మీచీనకవీనమణిసమితి నుతిగతి స
ధ్రీచీనతఁ గొల్చెదఁ ద,ద్వాచాగోచర కవిత్వవైభవ మొందన్. 12

సీ. విజయరామావనీవిభునింపుకొల్పోన
సుకవిత లాడించుసూత్రధారి
గంటమంటక యొక్కగడెను నూటులుపద్య
ములు సెప్పవనటున్న పోటుబంటు
కడఁగి తిట్టినతిట్టు కమసాలిసుత్తిపె
ట్టనఁ బేరుమోసిన యట్టిపిట్ట
యతిఁగూర్చుకైపె కవిత నేర్పుఁ దెలుపు
చును జాటి కూర్చి చూపించుచుండు

తే. నయినసూరన బెడిదంపుటడిదమునను
ముందుగ సలాముసేయక పోలునొక్క
కవిగ్గొనవాని కెటనైనఁ గాని యనిన
నేఁటి నామాట చెప్పఁగా నేఁటి కింక. 13

క. ఈరీతిగ సుకవిజనా,చారమున మదిష్టదైవసమితిఁ గొలిచి నేఁ
డీరచనకుఁ గడఁగిన యా,కారణ మెఱిఁగింతు సుంత గర్వం బెసఁగ.

సీ. శ్రీపీఠికానగరీమహారాజేంద్రు
నాస్థానవిద్వాంసుఁ డై రహించి
యల్ల మహామహోపాధ్యాయ సుబ్బరా
ట్సన్మణికాదిశిష్యత వహించి
పాతంజలాంతమౌ పాణినీయమున శి
ష్యశ్రేణి దిగ్దంతు లనఁగ దిద్ది
సూర్యనారాయణసూరినామమున వే
దులవంశమునకు దీప్తులు ఘటించి

తే. యలరు దేశికదేశికుం డగుమహాత్ముఁ
డాత్మశిష్యుండు నస్మదధ్యాపకుండు
నైన సర్వేశబుధు నరయంగవచ్చి
కౌముదిని బూర్తిసేయు నన్ గాంచి యనిరి.

చ. గురుజనపాదపూజ నొనగూర్పఁ దగున్ గద! మాకు మీకున
గురుపదపూజ రాయబుధపుంజవిభవ్యయశఃప్రబంధమున్
విరచనసేసి తచ్చరణనీరజములన్ గయిసేయ మాకు సం
తసము సువర్ణపూజన మొనర్చినరీతి ముదంబు గూర్చెడిన్.

శా. నీవాచావలినారసింహబుధునిన్ సేవించి భాషాద్వయీ
ప్రావీణ్యమ్ము గడించి కావ్యరచనాభ్యాసంబుఁ గావించుటల్
మావంకన్ బరియించు వ్యాకృతియు సమ్మాన్యత్వముం జెంద న
న్నా విన్నాణమునన్ రచింపుము కృతిన్ శక్తిన్ బరీక్షించెదన్

ఉ. కావున సుబ్బరాయబుధగంధగజేంద్రజనుఃపవిత్రత
త్పావనవంశవృత్తము నుపక్రమమందు ఘటించి తత్సుధీ
భావమహత్త్వతత్త్వపరిపాటియుఁ దద్గురుపట్టకీర్తిరా
జీవవికాసమెల్ల విలసిల్ల రచింపుము తత్ప్రబంధమున్.

క. అని నన్నుఁ గృతార్థుఁ జేయఁగ
మును గురువుల గురుఁడు సూర్యబుధుఁ డనువచనం
బున కనువుగఁ దద్గురుపూ
జనమహితోత్సవము గూడఁ జక్కఁగఁ గూడెన్.

వ. తరుణము దేశికేంద్రపదతామరసార్పణశోభితంబు సా
దరముగ నానవెట్టిన యతండు గురుప్రవరుండు. తత్కృతీ
శ్వరుఁడు సమస్తశాస్త్రమణిసాగరుఁడౌ జగదేకపండితుం
డరయఁగ నింతకంటె గలదా మఱిభాగ్య మటంచుఁ బూనితిన్. 20

వంశావతరణము.

మ. అల లోకేశ ముకుంద శంకరు లపత్యంబై నిజోత్సంగమం
దలరన్ సాధ్వ్యులకాద్యయైన యనసూయాదేవి దేవేరియై
వెలయన్ నేత్రమునుండి పుత్రునిఁ గళావిభ్రాజిఁ గన్నట్టి య
త్యలఘుం డత్రిమహర్షి తేజరిలు సప్తర్షీంద్రముఖ్యస్థితిన్. 21

తే. బ్రహ్మవంశోద్భవుండయ్యుఁ బరమసాధ్వి
యైన యిల్లాలికతమున నవ్విధాతఁ
బుత్రునిగ నేలికొనిన యయ్యత్రిమహిమఁ
బొగడఁ దరమౌనె సాహస్రముఖున కైన. 22

శా. పూతంబైన తదీయగోత్రమున సంభూతంబులై బ్రాహ్మణ
వ్రాతంబుల్ విలసిల్ల నందుఁ బొడమెన్ బ్రహ్మణ్యుఁ డొక్కండు దా
తాతా యీతఁడు వేదవిద్య నని యత్యాశ్చర్యచర్యన్ జన
వ్రాతం బాడుకొనన్ దదంకమునఁ దద్వంశంబు ఖ్యాతిన్ గనెన్. 23

క. ధాత లఖిల వేదములకుఁ, ద్రాతలు దీనులకు శిష్యతతులకు విద్యా
దాతలు శుభసంధాతలు, తాతాపూర్వాన్వయులు శతక్రతుగాతల్. 24

ఉ. ద్రావిడదేశమందుఁ దొలుతన్ జనియించినవారి కోట నాం
ధ్రావనివాసులయ్యు వ్యవహారము సర్వము నాంధ్రమయ్యుఁ ద
ద్ద్రావిడసంజ్ఞతో ద్విజవితాన మొకం డిదె పొందు నందుఁ దా
తా విమలాన్వయుల్ శ్రుతివితాననిదానత మించి రెల్లరన్. 25

శా. ఆ వంశంబటు లాంధ్రదేశమున నానాచోట్ల వ్యాపించుచో
నావాసంబుగ నిల్చె శాఖ యొకఁ డంత ప్రాంతవిభ్రాణన
శ్రీవిభ్రాజితపూసపాటికులధాత్రీభృన్మణీపాలితం
బై వాణీస్థిరవాసమౌ విజయపుర్యాసన్న భూమండలిన్. 26

క. ఆవిజయనగరమండల, భూవనితకు నగ్రహారములు హారములై
వేవేలు వెలుఁగఁ దరళం,బై విలసిలు 'నొంటితాడి' యనునొకఁ డందున్. 27

క. అయ్యగ్రహారవరమం, దయ్యావనీదేవవంశ మధివసియింపన్
ద్రయ్యధ్యయనాధారు ల,జయ్యులుపుట్టిరి యశోవిశాలుర నేకుల్. 2

తే. వేదమూర్తుల కుదయాద్రివీథియైన
విమలతాతాన్వయం బభివృద్ధినొంద
నందుఁ గామేశ్వరాభిఖ్యుఁ డలఘుతరత
పఃక్రియాచణుఁ డంత నుత్పన్నుఁ డయ్యె. 2

మ. పటుధర్మంబున వేదసంగ్రహణముల్ బాటించి గార్హస్థ్యలం
పటుఁడై దుస్తరమౌ పితౄణమును దీర్చన్ సంతతిన్ గాంచి పై
నటవీవాసమునన్ బ్రతిష్ఠుఁడయి బ్రహ్మజ్ఞానమార్జించి యం
తటఁ గామేశ్వరశర్మ గైకొనియె సన్న్యాసంబు ధన్యాత్ముఁడై. 3

శా. ఆబాల్యంబున కృత్రిమోక్తిపఠనాభ్యాసంబు కల్మిన్ మతి
ప్రాబల్యంబున మించుటన్ సతతవైరాగ్యప్రపూర్ణుఁడై మోక్షల
క్ష్మీబాంధవ్యము గాంచి శిష్యతతిఁ గూర్మిన్ జ్ఞానులం జేసి యా
శాబాహుళ్యం డగునాబుధున్ దలఁప నజ్ఞానక్షయం బెరికిన్. 3

చ. అతనికిఁ బుత్రు[illegible] యుదయమందిన లక్ష్మణవేదవేత్తయున్
వితతయశుం[illegible] పావనయుఁ బెనయున్ నిగమాననంబు, సు
స్థితియు [illegible]విభూతియు నుదీర్ణతఁ గాంచి త్రిమూర్తులో యనన్
దులిని బ్రసిద్ధికెక్కిరి యశేషజనస్తవనీయశక్తులై. 3

శా. ఆకామేశసుతుండు లక్ష్మణసుమేధోఽగ్రేసరుం డర్భకుం
డౌకాలంబుననే సలక్షణజటాభ్యాసత్రయీవేత్తయై
లోకాలోకకృతావనీతలము నాలోడించె నామ్నాయవి
ద్యాకేళీప్రతిమల్లుఁ డున్నె యొట నే నంచున్ జిగీషాధృతిన్. 3

సీ. పదము సెప్పను జయాస్పదముగాఁ గొమ్ములు
తిరిగిన బుధులతో సరకు గొనక
క్రమము సెప్ప ఝరీక్రమము దోఁప జతురాస్యుఁ
డైనఁ దోఁ జెప్పలే కాఁగిపోవ
ధ్వజము సెప్పను జయధ్వజమెత్తి యల భర
ద్వాజుతోనైన వివాదకేళి
జట సెప్ప నటరాజజటలఁ బోలి కలంగు
గంగాతరంగసంఘంబు రేప

తే. సాంగముగ నిట్లు వేద మష్టావధాన
రీతి నార్జించి రిపుల నిర్జించి మించి
యరిది యైనజటావల్లభాంకనంబు
లక్ష్మణావధాని గొనియె బాల్యంబునంద. 34

శా. పాలన్ దేనెల ఖండశర్కర దధిన్ స్వచ్ఛాంబులన్ బూన్చి యొం
డేలోటొందని రుద్రమంత్రములచే నేకాదశావృత్తిగాఁ
గాలగ్రీవున కన్వహంబు నభిషేకం బాచరించున్ దప
శ్శీలశ్రీలుఁడు లక్ష్మణాఖ్యుఁడు జగజ్జేగీయమానాఖ్యుఁడై. 35

తే. ఎట్టి యొద్దోటకము ఘటియిల్లఁగాక
యభవునారాధనమున నాపంతలోప
మలమకుండ నొనర్పకే "యమృతమ" స్త
నందు లక్ష్మణ బుధుఁ డొక్కనాఁట నేసి. 36

చ. సదమలశీలి లక్ష్మణవిచక్షణమౌళితపోబలంబె యిం
తదనుక సన్వయంబు వితతంబయి విద్యల నుత్తరోత్తరా
భ్యుదయపరంపరల్ వొరయ మూలమటంచుఁ దదన్వయుల్ సదా
మది జపియింతు రాబుధుసమాఖ్యను దారకమంత్రశేఖరిన్. 37

క. ఆలక్ష్మణనిగమఖనికి, నా లగ్న్యసు సాధ్వి కామమాంబికి హరికిన్
శ్రీలలనయటుల శివునకు, శైలజయటుమఘువునకును శచియటువలెన్. 38

క. ఆదంపతులకుఁ బుట్టి రు,మాపతియిత్కృపాకటాక్షమహిమఁ గుమార
షడ్దక్షమవిక్రముఁడా, శాదంపతులనోర్వ్యఁజాలుశంకరుఁడంతన. 39

చ. శ్రుతిహిత నాతిథేయవిధిశోభితుఁ డయ్యు గృహస్థధర్మమూ
ర్జితగతిఁ బాలనంబు నొనరింపఁగ లౌకికవృత్తినైన మహా
మతియగు శంకరుం డనుపమానపరాక్రమమూని యున్నతుల్
సతులయి కొల్వ నానతు లనంతమహోన్నతి మించ వర్తిలున్. 40

క. శంకరునర్ధాంగి యగుచుఁ
బంకజదళనేత్ర యొప్పెఁ బార్వతి యమాహా!
శంకరునర్ధాంగి యగుటఁ
బంకజముఖి పార్వతికిఁ దపగఫలము గదా. 41

తే. ఆసతీపతులకుఁ బుట్టి రనఘమతులు
నభవభక్తులు సూర్యనారాయణుండు

పాపనయుఁ బేరిశాస్త్రినాఁ బ్రథితనామ
ములను సుతులుత్రయ్యాధర్మములకు నెనఁగ.

తే. వేదసంభూతమాణిక్యపేటి యనఁగ
నెల్లరకు మిత్రుఁ డనఁ దమం బెల్ల నడచు
లోకబాంధవుఁ డనఁగ నలోకమహిమ
నాద్యుఁ డగుసూర్యనారాయణాఖ్యుఁ డలరు.

శా. శ్రౌతస్మార్తపురస్సరంబుగ యజుస్సామంబులన్ బాల్యమం
దాతం డధ్యయనంబు సేసి బహుయాగార్త్విజ్యముల్ పూని
ఖ్యాతిన్ గాంచి సదా సదాశివనమస్యాసౌమనస్యాప్తి స
ద్వ్రాతాభిష్టుతిపాత్రమై తనరె నేతన్మాత్రుఁడే యారయన్.

చ. అమృతమయూఖశేఖరు నహర్దివ మాతఁడు షోడశోపచా
రముల భజించుఁ జిత్తము హరప్రవణం బొనరించి కూర్చు, స
ర్వము దలఁచున్ 'శివాత్పరతరం నహి' యంచును, దాను మర్
మము గను టుంబికాపతి నమస్కృతె యందుఁ దలంచు నెప్పుడున్

సీ. ప్రత్యూషసమయందె పరిసరప్రసరత్త
రంగిణీ వారిపూరమునఁ గ్రుంకి
యర్కు భజించి గాయత్రి నుపాసించి
బ్రహ్మయజ్ఞాదికక్రమము నడపి
యచ్ఛిద్రితములు నవ్యములైన బిల్వద
ళములును విరిసుమనములు దెచ్చి
పంచామృతములు సంపాదించి కర్పూర
చందనాదికవస్తుసమితిఁ గూర్చి

తే. మడుఁగుల ధరించి రుద్రాక్షమాల లఱుత
నమరిచి విభూతి నలఁది కృష్ణాజినమున
నుండి హరుభక్తిఁ బూజించుచున్న వేళ
నరయవలె సూర్యనారాయణావధాని.

తే. సూర్యనారాయణావధాని సుకృతగరిమ
వలన విజ్ఞానవతి శీలవతి పతివ్ర
తాశిరోరత్నమగు సోమిదమ్మ యనెడు
తన్వి యిల్లాలుఁగొమ్మయై తనరె నపుడు.

క. ఏదమ్మ సాటిపైదలి
సోదమ్మకు? శాంతిదాంతి సుచరిత సతతా
మోద మ్మమరఁ బతికి నా
మోదమ్మటు గూర్చుసాధ్వి పొడమునె జగతిన్? 48

చ. చదువనిదై నఁగాని సహజంబగుజ్ఞానముకల్మి యంబికా
పదములు నాత్మనాథుపదపద్మములన్ భజియించుచున్ శుభా
స్పదమయి సోమిదమ్మ యనిశంబు తపం బొనరించుఁ "బుత్త్రులం,
చుదితులె యైన మించవలె సుత్తములై సములందు"నంచు లోన్.49

చ. పతి యొనరించు శంకరసపర్యకుఁ దోడయి పత్త్రపుష్పసం
తతి సమకూర్చి భాజనవితానము తళ్కులు గ్రమ్మఁదోమి యి
చ్చి తెలివి భక్తియున్ బెరుఁగఁ జెంత వసించి హరున్ భజించు త
త్కృతి కనుబొమ్మసన్నకటు వంకన యాయమ నిల్పుఁ జూపులన్.50

క. ఆయుత్తమదంపతులకు,నాయెడ జనియించి రప్పనాహ్వాయసుబ్బా
రాయాఖ్యపుత్త్రు, లిరువు ర,మేయప్రతిభాజితానిమిషధసచివుల్. 51

చ. గురుఁడె గురుండుగా విబుధకుంజరుఁ డప్పవధాని శైశవం
బరుగకయే యజుర్నిగమమంతయు నేరిచి పూసపాటి భూ
వరవరుఁ గాంచుకోర్కె యొదవన్ విజయాఖ్యపురంబు సేరి దు
ష్కరనిగమావధానమతి చాతురిఁ గాంచెను దన్నృపార్చలన్. 52

తే. అత్త పేరింటిదై తదీయోత్తమోత్త
మానుభావము లాదర్శ మటు గ్రహించి
యలరు సోనెమ్మ యనుసాధ్వి యాలుగా గృ
హస్థమణి యయ్యె నయ్యప్పనావధాని. 53

తే. తత యశుం డప్పనవధాని సుతులు గనిరి
వేంకటనృసింహనామాంక వేదవేత్త
రామమూర్త్యవతారమా రామమూర్తి
వంగసము వన్నె కెక్కి చెలంగునట్లు. 54

క. వేదపురుషుఁ డన భువి ను,త్పాదిలు వెంకటనృసింహభవ్యుండు యజు
ర్వేదనిధియై విజయపుర,వేదకళాశాల నేఁడు వెలయునుగురుఁడై.55

చ. అతనికి లక్ష్మివారలు తనయామణి యొక్కతె గల్గ దానిఁ ద
త్పతిఁ దనయింటఁ బెట్టుకొని తత్సుతులన్ సుతనిర్విశేషు

ద్ధతిఁ గనుఁగొంచుభార్యయును దానుముదంబుననుందు రెంతయున్
సతము మెలంగుఁగాత గుణసాగరుఁ డాతఁ డితోభివృద్ధిగన్. 5

ఉ. వేంకటనారసింహఘునవేత్తనుఁ దమ్ముఁడు రామమూర్తి యే
ణాంకమనోజ్ఞరూపమగు నాత్మభవత్రితయంబుగాంచి వం
శాంకురసాంద్రుఁడై దినదినాభ్యుదయంబున వాసికెక్కె; స
ప్పంకజగర్భునాయువొందవన్ విలసిల్లుత మాతఁ డెప్పుడున్. 5

తే. అప్పనవధానిమణివంశ మిప్పగిదిని
గందపెరడట్టు లభివృద్ధి నొందుచున్న
దింక శ్రీసుబ్బరాయబుధేంద్రుచరితఁ
దెలుపుదు యథామతిని సత్యవిలసితముగ. 5

క. ఆయన్నదమ్ములందు ద్వితీయుఁడు బుధసభల నద్వితీయుఁడు సుబ్బా
రాయసుధీంద్రుఁడు విలసిల్లు,నై యాకరణౌఘసార్వభౌమఖ్యాతిన్. 5

చ. అమలినసంస్థితిన్ గ్రహములన్నియు సత్స్థల మిచ్చురీతిగా
సమయఁగ సుబ్బరాయబుధుఁ డక్షయవత్సరపుష్యకృష్ణప
క్షమునఁ జని … బుట్టెనఁట కాంచఁగవచ్చిన కాంత"… ! రా
జ్యమునకు … పుట్టెనె" యటంచును హాస్య … లాడఁగన్. 6

క. ఆయమ్మల … ప్వాల … ను,నాయుబుసే యర్థవంతమయ్యె సకలవి
ద్యాయుత రాజ్యమునకు రా,జై యల … దై … మట్టులనిపించెను … కో. 6

క. జనకులు సుబ్రహ్మణ్యుం,డని గురువులు సుబ్బరాయఁడనియును లోకం
బునవారేక గ్రీవం,బున రాయఁడుశాస్త్రి యనఁగఁబొలుచున్ ఖ్యాతిన్. 6

శా. భాష్యంబుల్ విషయుక్సహస్రముఖుఁడై భాషింప వీతాసులై
శిష్యుల్ గూల వెతన్ బతంజలి ఫణిశ్రీఁ బాసి మర్త్యాస్యుఁడై
భాష్యార్థం బమృతోక్తులన్ గఱప సుబ్రహ్మణ్యుఁడై పుట్టి తా
శిష్యశ్రేణులఁ బ్రోచు నేఁ డనఁగ మించెన్ నామ మన్వర్థమై. 6

ఉ. రాయపదంబు కన్నడము రాజని దానికి నర్థ మీబుధా
గ్రేయుఁడు శాస్త్రిరాజయి చరించుటఁ బూర్వనిపాతరూపమా
రాయఁడుశాస్త్రి పేరు మధురంబయి యన్వయు నింపు గాన నే
నీయెడ నాసమాఖ్యవచియించుచునుండుదు నచ్చటచ్చటన్. 6

తే. సోమదేవీసతీగర్భశుక్తిమౌక్తి
కంబు శ్రీసుబ్బరాడ్విచక్షణుఁడు తొలుత

శైశవమునంద జనకునాచార్యకమునఁ
గఱచె స్మార్తము షోడశకర్మయుతము. 65

క. స్మృతిమూలము స్మార్తం బా
స్మృతి సంస్కృత మెఱుఁగ కన్వయింప దనుచు సం
స్కృతముఁ జదువ విజయపురికి
నతికుతుకత నేఁగి వచ్చు నం బానుమతిన్. 66

తే. తల్లిప్రోత్సాహమున సంస్కృతంబు నేర్వ
నెనిమిదేండ్లప్పు డనుదినంబును శ్రమంబు
నెంచ కవ్విజయనగరి కేఁగి వచ్చు
సుబ్బరాయండు చూపఱు చోద్యమొంద. 67

మ. జననం బాడిగ నుగ్గుపాలఁ గలయన్ శౌర్యంబె క్రోలించి పెం
చి నిజాపత్యము శూరుఁజేసిన శివాజీతల్లియే తల్లి కం
టనువర్తిన్ ధరియించి పుత్త్రు నసమానంబౌ సుధీత్వంబునన్
మనఁగాఁ జేసిన సుబ్బరాయజననీమ త్తల్లియే తల్లి నాన్. 68

సీ. అరుణోదయం బప్పు డాత్మజు మేల్కొల్పి
కాల్యవిధుల్ తీర్పఁగాఁ నొనర్చి
నులివేఁడినీట నొడలు గడ్గి చలిదిబు
వ్వము తృప్తిగాఁ బుజ్జనమునఁ బెట్టి
యల కేఁగుమటంచుఁ బొలిమేర దాఁక వె
న్నంటి సుద్దులు సెప్పి యంపి మరల
మాపట గ్రామసీమను గాచికొనియుండి
వచ్చినంతన యెదు ర్వచ్చి ప్రేమ

తే. గురియ నక్కునఁ గూర్చి మందిరము సేర్చి
కమ్మ నగునోగిరము పెట్టి కన్ను వెట్టి
పాఠమెల్లను జదివించు పనియ నిత్య
కృత్యమగు సుబ్బరాడ్జనయిత్రి కౌర. 69

సీ. వల్లింపఁజేయు నీపాఠమాపాఠమం
చనక మున్ జదివినయట్టివెల్లఁ
గడుపారఁ బెట్టు భక్ష్యము "లొంటిగాఁ బోవఁ
జాలనే" యన బలిమాలుకొనుచు

సంపించు శీతవాతాతప మెచ్చునాఁ
డైన ఛత్రోపానహమ్మొసంగి
తన ప్రక్కలోఁ బండికొనఁ బెట్టుకొని చెప్పుఁ
బూర్వపండితుల యద్భుతపుఁగథలు

తే. విజయపురి కన్వహంబును వెడలి బులుసు
సుబ్బయసుధీంద్రగురునిశుశ్రూష సంస్కృ
తంబు నేరిచి వచ్చుపుత్రకుని నిట్టు
లోము శ్రద్ధ మదిం గ్రమ్మ సోమిదమ్మ.

తే. బులుసు సుబ్బయ్యశాస్త్రిని వలఁప విజయ
నగరమును సంస్కృతాధ్యాపన ప్రయోజ
కుఁడు విజయరామభూనాయకుఁడును స్మృతికెఁ
దవుల కుందురె యెట్టి కదట్యులకును.

తే. అన్నవస్త్రంబు లిచ్చి విద్యాప్రదాన
మాంధ్రదేశమునకుఁ జేసినట్టి విజయ
రామనృపు[illegible]రియింక నప్రస్తుతమన
నౌనె యే[illegible]ధ్రుసను నెన్నఁ డైనఁగాని.

ఉ. సత్ర[illegible]ప్రసిద్ధి గలిమిన్ సుతమతా తమపూసపాటి సు
క్షత్రియవంశమున్ భరతఖండము నాత్మయశస్సితాంబురు
ట్ఛత్రవిలగ్నగుంజదళభాగ్యము నొందఁ జరించు దివ్యచా
రిత్రులు పుట్టి [illegible]స్త్రము లరిందము లొందరో రాజశేఖరుల్.

తే. వారిలో నాత్మనామాంకమై [illegible]హించు
విజయనగరంబు సామ్రాజ్యవిభవమునకు
స్వభుజదండమె వజ్రకవచముగాఁగఁ
తేజరిల్లు విజయరామరాజమౌళి.

శా. ఆధీపత్యంబు నాప్రతాపమును నాయౌదార్య మూపాలనా
సాధీయస్త్వముఁ బ్రాక్తనాద్యతనరాజన్యవ్రజంబందు నే
మేధాశాలికిఁ గల్గఁబో; వఖిల భూమీనాథ మూర్ధన్యచ
ర్యాధుర్యుం డగురామరాణ్మణికె సాధ్యం బయ్యెఁ గానీ ధరన్.

చ. వడిగల తేజినెక్కి యసివాలుగ నేఁగుచుఁ ద్రోవ క్రేవఁ బా
ల్పెడు వటశాఖిశాఖ నిరుచేత గ్రహించి పదద్వయిన్ బడల్

40

పడఁ దురగంబునెత్తిన యపారబలుం డగురామరాజభూ
పుఁడు నరమాత్రుఁడే యనుచు భూజను లిప్పటి కుగ్గడింపరో. 76

క. ఆవిజయరామరాజో, ర్వీవరచూడావతంసువిక్రమ మెన్నం
గా వశమె పులులుపిల్లులు,గ్రావంబులుబంతులయి కరంబులనిముడున్.

సీ. ఈనినపులి నొక్కఁడే పొదలోఁ దూఱి [77
చెవిఁ బట్టి యీడ్చి తెచ్చినమగండు
కళ్లెంబుఁ బల్లంబు గట్టకే తోకలాఁ
శ్వముల నేనియు నెక్కఁ జాలురౌతు
రెడ్డి సన్యాసియన్ దొడ్డమల్లుని లెక్క
గొనక బంటుగ నేలికొనిన బలియుఁ
డెలమి రూపాయి నంగుళులమైనంబుగా
నదిమి ముద్దగఁ జేయునట్టి దిట్ట

తే. మూర్త మగుషౌత్రమనఁ దోఁచి భువిని నెందు
నెదురు లేక చరించిన యిద్ధచరితుఁ
డతఁడు శ్రీరామలీలామహాప్రణేత
విజయరామమహారాజ విభుఁడు వెలయు. 78

సీ. చేయించె కోష్టులచేఁ బెక్కుజన్నముల్
దేవతలకుఁ బుష్టిత్రేప్పులొదవ
వేయించె ధనములు వేవేలొసంగి వే
ప్రుస విప్రవటులకు మూఁజిముళ్లు
వ్రాయించె నగ్రహారాయుతంబులు నిప్పి
శాశ్వతంబుగ శిలాశాసనములు
వ్రేయించెఁ బలుమఱు విజయుఁడింపమునులు
వైరిశుద్ధాంతగర్భములు జాఱ

తే. "కే, సి, య, స్సయి" బిరుదాభిఖ్యతుఁడు పరశు
రామ రఘురామ బలరామ భీమనామ
విజయసారైకరూపభావితసమాఖ్యుఁ
డౌ విజయరామ గజపతిక్ష్మావిభుండు. 79

క. రాజ్యమ్ముద్విగుణమయ్యెను
బ్రాజ్యమ్మాదాయమయ్యెఁ బండితులకు సా

మ్రాజ్యమహాసుఖమబ్బెను
బూజ్యుండగు రామరాజపుంగవుమహిమన్.

ఉ. వేలును లక్షలిచ్చి నిలిపెన్ గరుణోదధి యైనరామభూ
పాలుఁడు వ్యాధితాబలలపాలిసుధారససింధువైన వై
ద్యాలయ మొండు పట్టపదమందెడువారలఁ దన్ప హూణవి
ద్యాలయ మొండు డాక్టరుల సద్భుతరీతిగఁ బూన్చి రెంటనున్.

సీ. తనపీనరోరుదోర్దండశుండాప్రాప్తి
విమతభూపాబ్జషండములఁ ద్రెంచుఁ
దన వినిర్మలయశోదంతఘాతముల ది
క్తటుల వప్రక్రీడఁ దవిలి సేయుఁ
దనగండభాగమండన కాకపక్షదా
నాంబుధారల భ్రమరాళి మనుచుఁ
దనయగ్రహారసంస్థాపనగతుల గం
భీరభావంబు నేపారఁ జూపుఁ

తే. గలయు సామంతరాడ్గజఘటలు గొలువ
మునుఁగుఁ గృతిసరసుల ఘనసితాభ్ర
ఘూళి... మందలందుకొను విజయ
రామనరపాలగజపతిరాజ మౌళి!

సీ. కాశిలో బుధుఁ డొక్క కాశినాథుఁడె యన్ స్తు
తింగన్న గురుఁడు దిద్దినమనీషి
శ్రీహరిభాష్యేందుశేఖరంబునకు వ్యా
ఖ్యార్థచంద్రికఁ గూర్చినట్టిసుధీ
శబ్దరత్నమునకు సానవెట్టి తదీయ
చిత్రప్రభలు బయల్ సేయుపెద్ద
శబ్దేందుశేఖరాశయము రత్నాకరా
మునయందు సమ్మఁజూపిన బహారి

తే. యయిన హరిశాస్త్రి భాగవతాన్వవాయుఁ
దెచ్చి యాస్థానబుధుఁ జేసి మెచ్చుదాఁక
నిద్ర గనఁడు విజయరామనృపతి యనఁ ద
దీయవిద్యావ్యసన మెంతో తెలుపఁ దరమె.

శా. తమ రాజ్యాంశము కా[illegible]ంపఁగా నెగ్గ, ని
త్యము నవ్వీటిబుధుల్ వచించుకొను శాస్త్రార్థంబు లాలించుటన్
మమతన్ దాదృశభాగ్యమాంధ్రమహికిన్ సంధింప విచ్చేసి యు
త్తమమౌ సంస్కృతపాఠశాల స్వపురిన్ స్థాపించె నానాఁడె తాఁ. ౮4

క. అలబులుసు సుబ్బయసుధీ,తిలకం బావిజయనగరదేవేంద్రకృపన్
వెలసిన గీర్వాణకళా,నిలయోపాధ్యాయపదవిని గొనె బ్రతిభన్. ౮౫

ఉ. మానిసమప్రభావుఁడు సమగ్రసుపర్వసరస్వతీమన
స్స్థానుఁడు నైనసుబ్బయసుధీమణి సంతతబోధదీక్ష వె
న్నానినచోట గుంటపడినట్టి కళానిలయాశ్మభిత్తికా
స్థానమె యొజ్జబంతియయి చాటదె నేటికిఁ బ్రాజ్ఞకోటికిన్. 86

క. శ్రీవిద్యాఖనిసుబ్బయ,కోవిదుఁ డనువత్సరం బకుంఠితదీక్షన్
దేవీ నవరాత్రవ్రత,మావంత కొఱంత వోడమ నటు నెఱపెన్. 87

చ. ప్రతిశరదంబునట్లు నవరాత్రమహావ్రత మొక్కయేఁడు స
న్నుతమతి సుబ్బయాఖ్యవిబుధుం డొనరించుచు నుండఁగాఁ ద[illegible]
ద్భుతమహిమంబుఁగాంచి జనముల్ వెఱఁగొందుచు భక్తిఁ దత్పదా
నతులయి వెంట తెల్పెదను నమ్ముఁడు నమ్మకపొందు తత్కథన్. ౮౮

మ. నవరాత్రవ్రతపూర్తిసేసి గిరికన్యాస్వాంతసంతృప్తికై
యవనీదేవసహస్రముల్ బిలిచి మృష్టాహారముల్ వెట్టుచో
నివురన్ గ్రాఁగెడు పాయసంపుఘుటి బల్మిన్ [illegible]ంచి పైఁబోసికొం
చవశుండై భువి వ్రాలె శిష్యుఁ [illegible]ం డావాకగేహంబునన్. 89

ఉ. గొల్లుమనంగ నెల్లరు నకుంఠితధైర్యమతిన్ [illegible]ంబభ
క్త్యుల్లసితుండు సుబ్బయబుధోత్తముఁ [illegible]రసి మానకుండఁగా
నల్లన విప్రులారగ తినుఁడా యుదె యింక లేచు సత్కృపా
పల్లవితాత్మయంబిక కృపన్ గురియించు నటంచు వెండియున్. 90

ఉ. అన్నము దిందునే క్షణమునందె [illegible] యథాప్రకారమై
యన్నము పెట్టఁడేని గనుఁడా యని [illegible]డవాని నంబికా
సన్నిధినుంచి యెట్టులల శాంభవిఁ గొల్చెనొ కాని శిష్యుఁడ
న్నన్న! క్షణమ్మునన్ దెలివినంది ముదంబుధిఁదేల్చెఁ జూపఱన్. 91

ఉ. అట్టి మహోష్ణపాయసమునందు మునుంగుటగాని ప్రాణము
ట్టిట్టయిపోకగాని గురుఁడెత్తి యుమాపదపీఠసన్నిధిన్

బెట్టుటగాని తత్కరుణ పెంపున లేచుటకాని శిష్యుఁడే
యొట్టిడినన్ సరే యెఱుఁగఁ డొక్కటియున్ స్మృతిగాంచుపిమ్మటన్.

మ. కరుణాళుండు మహాతపస్వి యగుటన్ గాదే యసాధారణా
చరణం బైనతపంబుసేసి యటు లుష్ణంబైన తీరాన్ని
ర్ఝరిలోఁగూలి విచేతనుం డగునిజచ్ఛాత్రున్ భవానీకృపా
ఝరి నోలార్చి సచేతనున్ సలిపె విశ్వం బబ్బురంబందఁగన్.

ఉ. అంతటి యద్భుతావహమహామహిమున్ గరుణాబ్ధి వైదుషీ
మంతుని సుబ్బరామాఖ్యబుధమండలనాయకుఁ గొల్చి దృశ్యకా
వ్యాంతము నెల్ల సంస్కృతము నాస్థ గ్రహించెను సుబ్బరాయధీ
మంతుఁడు వత్సరత్రయము మానక నిచ్చలు వచ్చిపోవుచున్.

మ. పదిరెండేఁడులయీడునాఁటి కిటు దివ్యంబైన సాహిత్యసం
పదనార్జించి యమేయమేధ; బుధసన్మానమ్ములన్ గాంచుచు
న్నదశన్ రాయఁడుశాస్త్రికీర్తిలతయున్ బైపైకి మోసెత్తి స
చ్ఛదమై కోరకితంబునై పడయు చక్కంద్రాననాపత్కృతుల్.

మ. గుణసంపన్నుఁడు బాలుఁ డుత్తమకులాంకూరంబు శ్రద్ధాళు వ
త్యబుధీశాలి పటంచు మెచ్చుకొని పుద్రాభట్లసద్రాముల
క్ష్మణశాస్త్రు ల్లెస్సయ మాదరించి యతనిన్ శబ్దాగమార్థజ్ఞుఁగాఁ
బ్రియమారన్ నొనర్చి సిద్ధుఁడని గర్వం బంది రెంతేనియున్

చ. మఱులన సద్గుణసముచ్చితులై విలసిల్లు రామల
క్ష్మణు లలరామలక్ష్మణులె కాని యొకింతటివారె యారయన్
ఫణిపతిశాస్త్రవారణపద్ధతియం దసహాయశూరులై
తృణమటు శంభునైన గణింపక యోర్తురు ధీబలంబునన్.

సీ. అనుపమానోపాసనానందితశ్రీత్రి
పురసుందరీకృప వరలుమతులు
అప్రతిమాననిత్యాన్నదానమున న
గ్గలఁబొల్చు నుదారతుల్యకృతులు
అసమానపాండితీ నంతేనసత్సంత
తులఁ గృతార్థులఁ జేయు నలఘుమతులు
లసమానసకలభోగసమృద్ధిఁ జెన్నారు
నమరావతీ పట్టనాధిపతులు

తే. అర్థసంపత్తివిజితాలకాధిపతులు
క్షితివతీర్ణపుంభావభారతులు కృతులు
అనుజనసుతు లొందు నుదారగతులు
రామలక్ష్మణ పండితుల్ రాజహితులు. 98

క. అనుపనోద్వయి దుర్గో,పాసనగావించువేళ పగలును రేయుఁ
జేసెడు జప మటుసేయుట, పేసవిపస్తళ్లు లట్లు పేయుటకనగా. 99

ఉ. అన్నము వస్త్రమెందఱకు నాదృతిఁ బెట్టిరొ యెంతమందికిఁ
మన్ననతోడ వ్యాకరణమర్మములన్ విశదీకరించిరో
యెన్నివివాహముల్ నడుగు లెన్నికఁ జేసిరొ యాఫణీంద్రుఁడే
నెన్నఁగలాఁడె యన్ననిఁక నేనరమాత్రుఁడు తెల్ప నున్నటుల్. 100

శా. ఆసొభ్రాత్రము నామహావిభవ మూయన్నప్రదానవ్రతం
బాసౌశీల్యము నాయుమాచరణసేవాసక్తి యావిద్యలా
ధీసంపన్నత యాప్రబోధ మిల నెందేఁ గాంచ నోనే యహో
యారోదర్యుల కబ్బెఁగాక సహజంబై పూర్వపుణ్యంబునన్. 101

మ. ఫణిరాట్శాస్త్రమునన్ బృహస్పతిని గెల్వన్ గోర్కె చే వోల్లిల
క్ష్మణవిద్వాంసుఁడు వెల్పువీటి కరిగెన్ గాని పయోవృద్ధుఁడై
మణినా నిన్నటిదాఁక రామబుధసమాప్టుండ లేనొక్కొ మ
ద్భణితంబుల్ పణితంబులో నిజములో భావింపుఁడీ సజ్జనుల్. 102

ఉ. ఎన్నఁడొ చన్న లక్ష్మణబుధేంద్రునిమాట యటుండ మొన్నదాఁ
క న్నవయావనంబెనయు కైవడి యుండిన రామశాస్త్రి తా
నిన్నను గన్నుమూసె విధి నిష్ఠురవృత్తికి లోఁగి, యాతఁడే
యున్నను నేఁటి యుత్సవమహోన్నతి నుందునె పట్టఁ బగ్గముల్.103

ఉ. శ్రీయుతపూసపాటికులశేఖరభూవరగజేంద్ర మానితుల్
ధీయుతు లాబుధుల్ విజయనీస్థిపహింప ఫణీంద్రశాస్త్రమం
థాయితశేముషీయుతు సనర్చిరి పన్నని సుబ్బరాయవి
ద్యాయువతీమనోహరుముదాప్తిఁగృపు సునుద్రోణుఁడుంబలెన్.104

ఉ. వ్యాకరణాధ్వసీన మతిపాటవమున్ ఘటియించి యంతతోఁ
బోక యలంక్రియాగమసముద్రముఁ ద్రచ్చి తదుద్గతామృత
స్వీకృతిపాత్రుఁ జేసి తమశిష్యుని రాయఁడుశాస్త్రి నాత్మనెం
తో కృపనూని పూర్ణవిబుధున్ బొనరించిరి రామలక్ష్మణుల్. 105

శా. ఆమూలాగ్రమలంక్రియాగమము శబ్దామ్నాయమున్ నేర్పియు
మీమాంసాద్యవశిష్టశాస్త్రపటిమన్ జేకూర్ప శ్రీసుబ్బరా
డ్ధీమన్మౌళి కనుగ్రహించి రచలాధీశాత్మజామంత్రవీ
క్షామాన్యత్వము రామలక్ష్మణబుధుల్ శశ్వద్దయానేనధుల్. 1

తే. శ్రీత్రిపురసుందరీకృపాసేచనమునఁ
గాదె రాయఁడుశాస్త్రి కేగంటవరుఁడు
నంత నశ్రుతచరమగునట్టి శాస్త్ర
మైనను వశంవదమ్ముగా నబ్బుటరయ. 1

చ. ఇరువదియేండ్లు రానపుడె యీక్రియ వ్యాకరణాదిశాస్త్రసా
గరములు గ్రోలి వింధ్యనగకల్పుల దుర్భరగర్వతుంగశే
ఖరులఁ గుఱండితాళి మహిఁగ్రక్కనఁ ద్రొక్కుచుఁ గుంభజుండటు
వరలు స్వశిష్యజీవనమిళత్కలుషోత్కరశాంతిహేతువై. 1

తే. బ్రహ్మచర్యంబుఁ వోఁఱఁగి గార్హస్థ్యమహిత
ధర్మపరిపాలనోత్సుకత్వమున ధవళ
రామయామా[illegible] సుతనయ సూరమును రమను
మించుసతి [illegible] బుధుఁడు వరించె నతిగ.

తే. విజయ[illegible]సమహారాజపృథుతపఃఫ
లంబు సకలకళావలంబంబు నైన
శ్రీమదానందనృపసుధాధాముఁ డపుడె
సింహపీఠోదయాచలశిఖర మెక్కె.

సీ. హాయనం బొకఁడె కా దఖిలవత్సరములు
నానందనామధేయమె వహించె
ఋతు వొక్కటియ కా దశేషంబు నానంద
మయమై వసంతనామమ్మె దాల్చె
నొక్కమాసమ్మె కా దున్నవి నానంద
కందమై మధుసంజ్ఞికంబు లయ్యె
బహుళపక్షములును బరిపాటి నానంద
సాంద్రమై శుక్లపక్షముల యయ్యె

తే. కడను రాత్రిందివమ్ములు గడె లటుండఁ
గాష్ఠలుఁ బదంశములు నగుకాలమేని

గనె నభిన్నత యానందమునకుఁ దనకు
భవ్యుఁ డానందగజపతిపాలనమున. 111

ఉ. కొం డని యావిభూత్తమునకున్ బహుమాన్యత నాంగ్లసార్వభౌ
ముం డొసఁగెన్ సమస్తనృపముఖ్యసభాస్థలి "గ్రేట్క మేండరా
ఫిండియనెంపయర్" బిరుద; మీనృపుబాహుపరాక్రమక్రమం
బండగ నున్న శాత్రవభయం బుదయింపఁ దరంబె యన్నతిన్. 112

తే. కే. సి. య. స్సయి, కడపున జీ. సి. ఐ. ఇ.
పొడము టసువొక్కొ సింహంబుకడుపునందు
సింహమే పుట్టునని ప్రశంసింప జగము
విజయరామేంద్రు నానందవిభుఁడు నెగడె. 113

సీ. కంతువసంతేందుకమ్రత లేనృపు
మంజులతకు మేనమామ లయ్యె
బ్వాదశాదిత్యబింబము లేనృపతిశౌర్య
కీలికి విస్ఫులింగాళి యయ్యెఁ
గామధుక్కల్పచింతామణు లేనృపు
దానలక్ష్మికి సహోధ్యాయులయ్యెఁ
జక్రవాళాద్రి యేజనపాలుకీర్తిః
ద్మాయతాక్షికిఁ గృతకాద్రియయ్యె

తే. నాతఁ డానందగజపతిక్ష్మాతలేంద్రుఁ
డలరు విజయపురీరాజ్యహైమసింహ
పీఠభూషాయితుం డంఘ్రిపీఠబాంధ
వితసకలరాజశేఖరద్యుతివృతుండు. 114

క. ప్రభుఁడన నానందానని,విభునకె తగునంత పాఁడు పృథ్వి "నభూతో
నభవిష్యతి" యనిపించెనె, విభవయశఃపాండితీకవిత్వప్రౌఢిన్. 115

మ. "అరబీ పారసి గ్రీకు ల్యాటిను తెలుఁగాంగ్లంబు గీర్వాణముల్
పరిపూర్ణంబుగ నేర్చి యన్నిటను గావ్యంబుల్ రచించెన్ సుధీ
వరుఁ డానందనృపాలుఁ" డంచు నదె బీర్వాలందుఁ దత్తత్కృతుల్
వరుసన్ నేఁటికి దాల్చి మోతిమహలొప్పన్ సాక్ష్య మింకేటికిన్.116

మ. హరిశాస్త్రీంద్రుఁడు పేరి వేంకటబుధుం డాచార్యులై శబ్దశా
స్త్రరహస్యంబుల నేర్పఁ; దద్జ్ఞులఁ బరీక్షన్ జేసి సత్కారముల్

బరిపాటిం బచరింపఁజాలిన మహాపాండిత్య మానందభూ
వరుఁ డార్జించి రచించె వాణికి యశఃప్రాసాదసంవాసమున్. 1

శా. హాయిగ వీణఁ దేనె గురియన్ మృదువాద్యము సూపు సూర్యః
రాయణ సోమయాజి కెనయాచు మహాద్రుతకాలవాదనా
ప్యాయనుఁ డైనవీణరమణార్యునికిన్ బయిచేయియై మహా
గాయకనాయకుం డతఁడు గానకళన్ వెలయించు వీణియన్. 1

తే. ప్రతిగృహము శారదావిహారస్థలముగఁ
జేసి భోజునిధారాపురీసమముగ
విజయనగరంబున కపూర్వవిభవ మమరఁ
బాలన మొనర్చె నానందపార్థివుండు. 1

శా. గానం బొక్కెడ వేదఘోష మొకవంకన్ శాస్త్రవాదప్రతి
ధ్వానం బొక్కెడ వాఙ్ముఖంబు లోకక్రీడన్ నాట్యకేళిపటు
స్వానం బొక్కెడఁ గల్గనిండుకొలువౌ సర్వంకషప్రజ్ఞుఁడౌ
నానందావనినేతయస్వహము లోకానందసంధాత యై. 1

శా. గంధర్వాం[illegible] లైనవైణికు లసంఖ్యాకుల్ సమానశ్రుతుల్
సంధానించిరి పిణలంది యొక కాలం బందె హాయింతు రా
గంధర్వుల్ ప్రకటంబుగాఁ జనతద్గంధర్వధారాక్రమం
బంధప్రక్రియఁ గుంటువోవ నిరతం బానందభూభృత్సభన్. 1

క. ఆనందభైరవీరస,మానుట గానమునఁ గా కనామయమగు నా
యానందనృపతిపాలన, నాని యొఱుఁగ రెపుడు మందటంచున్ (

ఉ. కందుమె యట్టివైణికశిఖామణి, నంతటి విద్వదిందునిన్ [ముల్.]
విందుమె యట్టిమాతృపదనిశ్చలభక్తిసమేతునిన్ గనుం
గొందుమె యట్టిధర్మపథగోచరశీలుని విందుమొక్కొ యా
నందమహీంద్రుఁ బోల్చికొని నందితచిత్తుల మాట కేనియున్. 1

తే. తత్పురుషుఁ డంచు మఱికర్మధారయంబ
టంచుఁ గాదు బహువ్రీహి యంచు నిటుల
బుధులు వివరింప నానంద భూతలేంద్ర
పండితప్రభుబిరుద మన్వర్థ మయ్యె. 1

సీ. పాలమున్నీరు దుగ్ధపాలయ్యెఁ బ్రాలేయ
భూమీధరము వెన్నముద్ద యయ్యె

సమృతదీధితిబింబ మపతంసమణియయ్యెఁ
గలహంసములు హంసకంబు లయ్యె
శారదాభ్రములు నీశాంబరము లయ్యె
హిమవాలుకలు సైకతముల యయ్యెఁ
గైలాస మచ్చనగాయయయ్యె సితాబ్జ
షండంబు ముద్వంపుఁ జెండు లయ్యె
తే. సురతురంగమతంగజసురభితరులు
కేళికారత్నపాంచాలి కాళి యయ్యె
శ్రీమదానందదంతీంద్ర నృపతిచంద్ర
కీర్తి కన్యకుఁ ద్రైలోక్యపూర్తికార. 125
. కోపమున దుష్టరిపులకు, రూపమ్మునఁ గామినుల కనంతుఁడుఁ డౌఁగా
కోపఁడుగదచలిచీమయు,నాపదఁబొరయుటకునాదయాళుం డెపుడున్.
ఏ. దేవీ మనూపాసనావైభవముఁ దెల్ప [126
బాదరీనుంటపంబు లేదొ
లలితవిహారశీలముఁ దెల్ప నందన
వని కెనయగు పూలబాగు లేదొ
చాంపవిద్యాపటిష్ఠతఁ దెల్పఁ గృతకప
ద్మవ్యూహరచనాపగంబు లేదొ
యగ్రహారప్రతిష్ఠాసక్తిఁ దెల్పఁగా
నమితశిలాశాసనములు లేవొ
తే. శ్రీమదానంద గజపతి క్షితిమహేంద్రుఁ
డే శరీరంబు తొలఁగెఁ గానీ తదీయ
కీర్తి వల్లికలకు సుపర్వ్ను కృతమ్ము
లయిన కృతు లెన్ని నేఁటి కీయవని లేవు? 127
మ. జనకస్థాపిత హూణసంస్కృతకళాశాలాన్వయిన్ సోదరీ
జనమట్కోమును బ్రాప్తరూపపతిహస్తప్రాణ బూన్చి స
జ్జనసంతానముఁ గాంచ దీవెనలు నిచ్చల్ సేయుచున్ బ్రీతిఁదా
జని గన్గొంచు సమస్తవైభవము లాత్మానాయకుం డిచ్చుచున్. 128
శా. ఆయానందనృపాలకల్పకమహీయశ్ఛాయఁ బెంపొందుచున్
స్థాయిత్వంబున మించుసంస్కృతకళాశాలన్ స్థిరంబౌ నుపా

ధ్యాయస్థానమునందు రాయబుధుఁ డధ్యాసించె విద్యార్థులన్
స్ఫాయత్పాండితిఁ ధన్యులన్ సలుపఁ నాపాణిన్యుపజ్ఞంబునన్.

శా. ఎమ్మే బీయలు పట్టభద్రుఁడగు టొండే కాక గీర్వాణసా
ర మ్మామూలము గ్రోలి యందుఁ గవియా రామానుజాచా
త్తమ్మున్ బోధననైపుణిన్ గొని తదధ్యారోపితాధ్యాపక
త్వమ్మున్ గాంచుటయన్న రాయఁడుమహాంతర్వాణికే చెల్లుఁగా

ఉ. వారపు భక్తిఁ గొంచుఁ బయిపస్త్రము లేకయుఁ బొత్తమింక బ
చ్చారణ చేతగాని యలసవ్రజమేని దదీయసత్కృపా
పూరమునన్ మునింగి మరఁబోసినధాన్యము బియ్యమౌనటుల్
సూరివతంసులై విభవ శోభితులౌచు వహింతురున్నతిన్.

సీ. తారకనామంబు తీయనభాష్యాంత
మమితభక్తిఁ బఠించి నట్టివాఁడు
ఆర్థికగ్రంథసాహాయ్యార్థమై తర్క
మఖిలమాపయి నేర్చి నట్టివాఁడు
అంతరంబునఁ గంతరాయముల్ గలిగియు
నాత్మభక్తిని బాయనట్టివాఁడు
చదువంగఁ బొడిమిసుభక్తికుదిరితచ్ఛిష్యుల
మంచుఁ జేరఁ గని జీవించువాఁడు

తే. నింక నెందఱో తచ్ఛిష్యు లెంచఁదరమె
నేఁటి వైయాకరణుల గణింతుమేని
సుబ్బరాడ్గురువంశసంస్యూతు లగుట
తప్ప దానేతు హిమనగాంతరధరిత్రి.

ఉ. ఏయెడ నెవ్వఁడో మిగులు నేమొ గురున్ బడఁగోల్పి నేర్చు వ
డీయెడ శబ్దశాస్త్రవిదు లెందఱొ యుండఁ జు నించుమించుగా
రాయఁడుశాస్త్రి శిష్యులపరంపరయందలివారె యాంధ్రదే
శాయతభాగ్యమే మనెద నంతటి పండితుఁ గాంచనోచుటన్.

తే. తర్కశాస్త్రపిపాసితాంతరకరణుని
రాయబుధుఁ గాంచి యానందరాజమౌళి
పండితప్రభుఁడౌట నప్పాటనొసఁగె
విద్య నేర్వంగ గౌరవ వేతనంబు.

సీ. కాశిలోఁ జదివెడు కాలమందె మహామ
హులఁబిల్చి వాదించి యోడఁబుచ్చి
యాత్మదేశము చేరు నంతరంబున నవ
ద్వీపపండితుల వాదించి గెలిచి
యితరపండితులు వేల్లే నెఱుంగని పదు
నెన్మిదిప్రకరణాలెలమి నేర్చి
విజయపురోల్లాము విశ్వంభరేంద్రుల
యాస్థానపండితుం డై చెలంగి
తే. న్యాయవైశేషికాద్యసాధ్యశ్రుతాబ్ధి
తఱచి బుధులకు సుధలిచ్చి ధన్యచరితుఁ
డైన కూరెళ్ల సూర్యనారాయణబుధు
పరమకృపనేర్చెఁ దర్కప్రకరణములను. 135

శా. ఆర్వీ బిడ్డలఁబోసి కాశిపురిఁ బ్రాయంబెల్ల వెచ్చించి ని
ర్వేలప్రక్రియఁ దర్కముల్ బడయు సచ్ఛ్రీపాదు శ్రీపాదపం
శాలంకారిత రామసూరవరశిష్యత్వాదు సేవించి త
ల్లీలల్ నేర్చిన సంగమేశ విబుధాధీశుండు సామాన్యుఁడే. 136
క. ఆసంగమేశ విద్వత్కేసరి యావిజయనగరగీర్వాణశి
వాసమునఁ దర్కశాస్త్రోపాసనఁ జేసెకనపంబునం దలరారన్. 137
ఉ. సాదరబోధరంజిత సహస్రశతాధిక శిష్యు నయ్యన
న్యాదృశు సంగమేశ విబుధాధిపుఁ గొల్చి పఠించె న్యాకా
ణాదము గౌతమీయ మెడగ్గైనప్పుడ్డు సుహాస్తినేయుచుర్
వాదిమదద్విపేంద్ర మృగనాథుఁడు రాయడుశాస్త్రి ధీరతన్. 138
శా. ఆనందానిపాలదత్త బహుమానాసంనుఁడై మాక్తికా
స్థానాగార మలంకరించు బుధరత్నంబైన కామేశ్వరా
ఖ్యానుల్ గొల్లురివంశజుల్ గొలిచి వేదాంతార్థజిజ్ఞాసుఁడై
తానేర్చెల్ సకలంబు శంకరగురూక్తిం బ్రహ్మభాష్యత్రయిన్. 139
సీ. పఠియించినాఁడు కావ్యములు నాటకములు
బులుసు సుబ్బయశాస్త్రిఁ గొలిచి తొలుత
దరియించినాఁడు సద్రాభట్ల రామల
క్ష్మణుల ప్రాపొంది వ్యాకరణవార్ధి

గడియించినాఁడు తర్కమ్ము పూర్తిగ సంగ
మేశసూర్యబుధద్వయీదయాప్తి
వరియించినాఁడు శాంకరభాష్యభారతిఁ
గొల్లూరి కామేశ గురుల గొలిచి
తే. కట్టుగా నేర్చె గాంధర్వకళను కట్టు
సూర్యనారాయణాఖ్య శుశ్రూషఁ దనిపి
యిది యది యనంగ నేల నేఁ డెంచ సుబ్బ
రాడ్బుధుఁ డెఱుంగనట్టి శాస్త్రింబుగలదె? 14

ఉ. అంబుజపీఠినుండి సుతుఁ డొనలరాయఁడు శాస్త్రిఁ బ్రేమ నం
కంబునఁ జేర్చి రెండు చనుగట్టుల జిల్లని చేపువచ్చు దు
గ్ధంబులఁ ద్రావఁ బెట్టఁ గద గఱ్ఱని త్రేనుపుఁ బుచ్చుదాఁక లో
కాంబిక శారదాంబిక స్వయంబుగఁ బాడుచు ముద్దులాడుచున్. 14

చ. చదువును వ్రాయుఁ బల్కు సరసంబుగ పూరాణము ధర్మశాస్త్రముల్
చదివెను జెప్పె సూక్తులప్రసంగములన్ వెలయించె మ్యునిసిపల్
సభమున సభ్యుఁడయ్యెఁ బలుసార్లిటు లౌకికవైదికంబులం
దెదు రొకఁ డిందు లేక చరియించును రాయఁడుశాస్త్రి నేఁటికిన్. 14

శా. కాశీపట్టణశాస్త్రపార్షదకరీశారంగమౌఁదన్ జయ
శ్రీశృంగారము సుబ్బరాయసుమనశ్శ్రేష్ఠాళి చూపుల్ గొనన్
గాశీపండితు లంతవా రసహనగ్రస్తాత్ములై న్యాయమే
కోశంబందుఁ దలంచి కద్దుపడి రేకుల్ మేకులొం సన్ మనెన్. 14

సీ. గురునిపాఠమున కక్షరముఁ దప్పక చెప్పఁ
జాలు భగీరథశాస్త్రి యొకఁడు
ప్రతివాది గర్వనిర్వాపణచణబుద్ధి
శాలియౌ రాయప్పశాస్త్రి యొకఁడు
గ్రంథకర్తలను నంకనిలోపములఁ దీర్పఁ
సూర్యనారాయణసూరి యొకఁడు
పాణినీయమ్ము సర్వము జిహ్వ నెలకొల్పఁ
జాలిన నరసింహశాస్త్రి యొకఁడు
తే. సుబ్బరాయబుధేంద్రు శుశ్రూషకలిమిఁ
బ్రథమపర్యాయపుఁ బరీక్షఁ బ్రథమకక్ష్య

జయముగాంచిరి వరుసవత్సరములందుఁ
నెల్ల కాశీబుధులకుఁ గన్నెట్టుపాడమ. 144

క. రానీరు పరీక్షలకేటు, లేనియుఁ జనునెడల గెలువనీయరు గద కా
శీనివసద్బుధులీసుం,బూనుచు రాయబుధముఖ్య శిష్యుల నకటా. 145

ఉ. సనెకల్ డాచినఁ బెండ్లియాఁగునె పరీక్షల్ విశ్వవిద్యాలయం
బున స్థాపింతు నటంచుఁ జెన్ననగరంబున్ జేరి నేర్పొల్పి ద
ర్శనముల్ భాషలు శాస్త్రముల్ వరలఁగా రామానుజాచార్యుఁ డా
య్యన యాంధ్రద్విషయోపకారనిపుణం బొనర్చెమార్గంబునన్. 146

. విద్వచ్ఛిరోమణి బిరు,దద్వయి విద్యార్థులకు నొదవ సంస్కృతక
ళాద్వయి విశ్వకళాపరి, షద్వర్గామోదమొంద శ్రమపడి నిలిపెన్.

. బాల్యమ్మునంద దైవతభాష నవధాన
కౌశలిఁజూపిన కవివరుండు
ఆనందనృపకృపావాప్తి నెమ్మె బి యల్
పట్టంబుగొన్నట్టి పండితుండు
అప్రతిహతశాసనప్రభావతనేలు
బియ్యేకళాశాల ప్రిన్సిపాలు
ఆంగ్లేయ సమ్రాట్టుసమర్పిత మగు వాన్
బహదూర్ బిరుదుదాల్చు మహితమూర్తి [147

తే. చండకరు దుర్నిరీక్ష్యత చందమామ
చల్లఁదనమును బ్రోవైన సరణి నుల్ల
సిల్లి రామావతార ప్రసిద్ధిఁగాంచు
నమలచర్యుండు రామానుజాఖ్యమౌళి. 148

. ఆనతశిష్యశేఖరసహస్రసమర్పితపాదపద్ము రా
మానుజు నెన్నఁ నౌనె యొకయాంధ్రవసుంధరయందె కా దిఁకెం
దేనియు నిట్లు హాణకళలెల్లను నే ... నిధానమున్
గానమనంగ నద్భుతముగా నడపించెను ... గాలెఁజిన్. 149

. ఆంగ్లవిద్యార్థు లన్నార్థు లగుచు నల్ల
లాడకుండ మహారాజు నంతరంగ
మును గరంగించి సత్రంబు ననువుకొల్పి
యరయునెప్పుడు తాన రామానుజుండు. 150

శా. శ్రీరామానుజు దివ్యసుందరతనూ శ్రీయుక్ మహామేధయుక్
ధీరత్వంబు నఖండపాండితియు నధ్యక్షత్వదక్షత్వమే
తీరోయంచుఁ దలంపనేల? కనరాదే తత్ప్రతిచ్ఛాయయా
నారంగార్యుని నత్సుతుక్ దెలియుఁ బ్రత్యక్షంబుగానన్నియున్.151

మ. అసివాఱం చోకనాఁ దెలుంగ కసిధారాశ్చర్యచర్యక్ గళా
భ్యసనప్రక్రియబోధనక్రియల యానత్కాలముక్ మున్ని కీ
ర్తిసుధాలేపమునక్ గళాభవనముక్ దిద్దించు రామానుజా
ర్యసమాఖ్యక్ జపియింపఁగావల దెయాంధ్రుల్ నిత్యముక్ భక్తిమై.152

క. హయాణకళాశాలకుగీ, ర్వాణకళాశాలకాధిపత్యము గని వి
న్నాణమునవడపునతఁడిల, రాణింపఁగనిస్పమతిజరామయుఁడయ్యెన్.

ఉ. మానితవర్తనుండు ఋజుమార్గవిహారధురంధరుండు రా [15
మానుజుఁ డెప్డు నాయకపదాంచితుఁ డయ్యెనొ యాక్షణంబ వై
మానిక భారతీభవనమహాళిఁ దనప్రప్రధానపండిత
స్థానమునందు [illegible] యుఁడు విచక్షణు నిల్పె గుణానురాగుఁడై. 15

ఆ. అమరభాష [illegible] నమరాంగనాఝరి, సప్రశమునగనె [illegible]తవధా
[illegible]మునను [illegible]గలుగు రామానుజా, చార్యుఁడను నసన్యసాధ్యకీర్తి

తే. అట్టి రామానుజార్య ప్రభూజాతినియమము [15
వడయు రాయఁడు బుధుఁ డింతవాఁ డటంచు
నేటికి వచింప నొ అగల్గు గీటునకును
నిలుచు పసిఁడికి వలెనె వన్నెలపరీక్ష. 15

సీ. తనకచుంబితమహాచుఁ దనుపవిద్యార్థుల
వేదశాస్త్రార్థముల్ విప్పిచెప్పెఁ
దనకనాఘ్రాతగంధంబైనఁ బ్రాతిశా
ఖ్యలనట్టె కని మర్మములను దెలిపెఁ
దన కశిక్షితముల్లైనను శిక్ష లోకమాఱ
యరసి తత్త్వరహస్యములఁ జూపెఁ
దనకనభ్యస్తమైనను నిరుక్తంబు భే
దించి తద్హృదయంబు తెల్లఁబఱచె

తే. అన్న సుతుఁడు వేంకటనృసింహఘనపాఠి
యమ్ము శేషావధాని మూలాన్వయుండు

రామ ఘనపాఠియును నేర్వరాఁగ సుబ్బ
రాయ బుధుఁడు సుధీంద్రు గౌరా యనంగ. 157

చదువనిశాస్త్రమైన నొకసారి గనుంగొని నంతమాత్రఁ ద
త్కృపయ మెఱింగి లెస్స వివరించు ప్రవీణుఁడు సుబ్బరాయకో
విదునకు బాల్యమాది గురువేశ్మనివాసమొనర్చి నేర్చి యిం
తదనుక వేలవెందముల నాటినవ్యాకృతియొక్క లెక్కయే. 158

ఎంతటి పండితుఁడేనియు, నెంతటి రాజాధిరాజకృతగౌరవవి
క్రాంతుఁడయిన సంసారని,తాంతవిచిత్రములకొగ్గఁడగుఁగడశిరమున్.

సతియగు సూరమాంబ గ్రహచారవశాన నకాలమృత్యుసం
గతయయి సుబ్బరాడ్బుధుఁ డఖండమనోవ్యథ నుండు నంత మా
న్యతముఁడు కాశినాథబుధుఁ డాదరణంబున నాణిపూస య
ట్లతివిమలాత్మయౌ స్వతనయన్ సతిఁజేసెను బాపనోవెమన్. 160

రాజగురుత్వవిభ్రాజియౌ వేంకట
శాస్త్రి కెవ్వం డాత్మజాతుఁ డయ్యె
ప్రాకృత సంస్కృతాంధ్రములఁ జతుర్విధ
కవితారచనఁ జేయఁగాంచె నెవ్వఁ
డెవ్వాఁడు ఫణిరాజునేని శాస్త్రార్థవా
దంబుల ముఖపిధానం బొనర్చుఁ
జిరకాల మభ్యసించినరీతి నూత్నమౌ
నే గ్రంథమే నన్వయించు నెవ్వఁ
డెవఁడు విజయపురీమహీభృత్సభాంత
రాళ దేదీప్యమాన సద్రత్నమట్టి
పేరి శ్రీకాశినాథకోవిదుని బాంధ
వంబు రాయఁడుశాస్త్రి కాభరణమగుచు. 161

పతిభక్తివల్లికా వాలంబు విద్యార్థి
గణములపాలిటి కన్నతల్లి
యమితకారుణ్యరసాంభోధి యతిథిని
కాయంబు పాలిటి కల్పవల్లి
శమదమంబుల కాకరము నిష్కళంకయ
శ్రీలక్ష్మిపాలిటి పాలవెల్లి

సౌభాగ్యలక్షణస్థానంబు బాంధవ
స్తోమంబుపాలి స్వర్గోమతల్లి
తే. యను పొగడ్తను గాంచి పట్టినది పసిడి
ముట్టినది ముత్యమై మిన్ను ముట్టఁగాఁపు
రంబు దిద్దికొనఁగ నైపుణంబుగలది
సుబ్బరాడ్బుధు నర్థాంగి సోమదేవి.

శా. ఆసాధ్వీమణితోడిసంస్మృతియు బ్రహ్మానందముల్ గూర్ప నా
ధీసంపన్నుఁడు సర్వదర్శనము లర్థిం గాంచి విన్నాణియై
యాసాయంబును యంత్రమ ట్లఖిల శాస్త్రార్థంబు లేకాకృతిన్
వ్యాసంగం బొనరించుచుం గఱపు శిష్యశ్రేణికిన్ నిచ్చలున్.

క. క్రమముగఁ బూర్ణాశ్వ మటని
కమరెన్ సంతానలాభ మమరుటఁ "బ్రజయా
హిమనుష్యఃపూర్ణ" యనుని
గమమ్మితరపూర్ణతలను గణియింపదుగా.

క. అర్ధంపతు ... బొడమిరి
... దనయ పెద్దలు ముత్యా
లుద్దియను వంశమలరఁగ
నుద్దీపింతురు నిరంతరోదయు లగుచున్.

తే. అందు రాయఁడుశాస్త్రి జ్యేష్ఠాత్మజుండు
సూర్యనారాయణాఖ్యుండు చూఱఁగొనియె
నాంగ్లవాగ్దేవతాహృదయంబునెల్ల
నచ్చుపడునట్లు తనను యమ్. యస్. సి. బిరుదు.

తే. పదపదార్థవివేచనాపటిమమించు
సుబ్బరాయ బుధేంద్రాత్మజున కతనిఁ
దప్పదాయెఁ బదార్థశోధకతయెంత
సంస్కృతము రోసి యాంగ్లమే చదివికొనిన.

ఉ. వేలకొలందియాచుఁ బృథివిన్ బ్రథకెక్కిన గొప్పగొప్ప యొ
మ్మేలను ద్రోసి రాజని యమేయమతింగొనె నాంధ్రవిశ్వవి
ద్యాలయమందు శోధకమహాధ్వపదస్థితి సుబ్బరాడ్బుధీ
పాలితనూజుఁ డిట్లె గరిమంబున రాజిలు వేయియేండ్లకున్.

క. పుత్రియయి మున్ను పొడమియుఁ
బౌత్రీరూపమును గూడఁ బడసెఁగదా బా
లా త్రిపురసుందరియు సుచ
రిత్రుని రాయఁడు బుధేంద్రుఁ బ్రీతు నొనర్పన్. 169
క. చిన్న సుతుఁడు సన్యాసియు, నన్నగ నెడువాఁడు వయసునఁ బిన్నయువి
ద్యోన్నతని బెద్దయయుతన, యన్నను దొరయించుదీక్ష నందిపఠించున్. 170
క. బాల యను పేరియగ్రిమ, బాలామణి రూపమెనసి పాతివ్రత్య
శ్రీలాగు మెఱసిసంతతి, కాళులవ్రేళులఁ బెనంగఁగా విలసిల్లున్. 171
ఆ. దోసతోటసాటి భాసిల్లుసంతతి
తోడ మగనితోడఁ గూడి యాప
యంత నంతవచ్చి యలరించి జనకుల
నేఁగునలయు సాదె వెల్లఁగొనుచు. 172
వ. తరుణుఁడు బుద్ధిమంతుఁడు సుదాత్తకులుండు కళాఢ్యుఁడైన స
న్యాసినకుఁ జిన్నపుత్రిని వివాహము చేసి సుఖాన రెండువ
త్సరములఁ బుచ్చునంతకె యసాధ్యపురోగము సోమదేవినిన్
బొరిగొనె మేటివైద్యుల కనుంగనగప్పి భయంకరాకృతిన్. 173
ఉ. అవ్యయదివ్యసౌఖ్యముల హార్దిక మొందుచు స్వప్నమందు నే
నే వ్యథ యింతెఱుంగ కొంపలించుకగోడ్వడ నైజములేని సం
భావ్యకృపానిధానమగు మాన్యచరిత్రను సోమదేవినిన్
భావ్యతిఘోరదుఃఖము వినన్ గనఁడు హరించె దైవమే. 174
ఉ. పూతచరిత్రయై యఖిలపుణ్యసతీమణులందు మానయా
నాతలిరంకుఁబోణి తనుపట్టులబిడ్డలు సుబ్బరాట్సుధీ
జాతక మిట్టి మాతె ననఁ జాలినచందము [illegible] యజా
మాత గతాసువయ్యెఁ బతిమానము లేనియు నుండకుండఁగన్. 175
ఉ. రూపము గంటఁబడ్డ నెడుగొమ్మున [illegible] పుట్టతోఁచు నే
పాపమెఱుంగనట్టి పసిపాపకప్రతికారమైన [illegible]
తాపముకల్గెనే యని క్షణక్షణమున్ మనసెల్లఁగాలఁగా
దేవతిహీనయైనసుత యింట మెలంగఁగ నమ్మకబ్బకున్. 176
శా. ధీరుండౌటను సుబ్బరాయబుధుఁ డార్తిన్ మ్రింగె లోలోనఁ దత్
స్త్రీరత్నం బగుసోమదేవి వసుధన్ జీవించియేయున్న నే

తీరా దుఃఖము గాంచునో యదియుఁ బుత్త్రినిష్ప్రీతి కారత
ఘ్నో రాకాసుదుఃఖముల్. మదికి నగ్నుల్ దాపినట్లుండినన్.

క. జాయావియోగమును దను,జాయాతన సుబ్బరాడ్విచక్షణుమదిఁ
దాయత్తమొనర్చెంగా, కేయెడ నా కలోపమున్న దే యెన్నంగన్

ఉ. చేతికి నిండుగా ధనమశేషమహీశసపర్యలుఁ బుధ
వ్రాతగుణత్వముఁ జయపరంపరగల్గ సుతుల్ స్నుషల్ తనూ
జాతలు నల్లుఁడుఁ మనుమసంతతులాదిస్వకీయు లెప్పుడుఁ
బ్రీతి భజింతు రాతని యదృష్టమొకింతటిదే తలంపఁగన్.

క. శ్రీయుతజార్జివసుమతీ, నాయకకరకంజలేఖనపరిష్కార
స్థాయన్మహామహోపా,ధ్యాయబిరుదమందెనతఁడనన్యాదృశుఁడై

శా. లేరా కుండలిపండితుల్ వసుధ? ఢిల్లీరత్న సింహాసనం
బారోహించినవేళ జార్జి భువనాధ్యక్షుండు శ్రీసుబ్బరా
ట్సూరిశ్రేష్ఠునె తన్మహాబిరుదభూషన్ జేయు టెన్నంగ వి
ద్యారాజ్యైకసితాతపత్త్రవిభవార్హప్రజ్ఞుఁ డంచున్ గదా.

తే. పరమహామహోపాధ్యాయ బిరుదమర్థ
వంతముగ మల్లినాథవిద్వాంసుఁ డపుడు
నేఁడు రాయఁడుశాస్త్రి పూనెను గాక
యానపడ నేమగుఁ బగటివేసగాండ్రు.

మ. జనముల్ రాయఁడుశాస్త్రి గొప్పతనముఁ శ్లాఘించుచో 'సం
సినచే' యంచు వచించు లక్షణకు వక్షోణాధిధావృత్తిఁగూ
ర్చెనవర్ష్యంబు సువర్ణకంకణమొగిన్ బ్రిన్సాఫు వేల్సుప్రభుం
డనుసంధించి తదీయహస్తమున కారా యాచితోద్యుక్తుఁడై.

క. ఆనందనృపతి తమ్ముఁడు, శ్రీసంపన సుందరుఁడు గరిష్ఠాశయుఁ
డ్త్యానందకందమై యా,స్థాని దీపించు నవ్విజయరామాఖ్యన్.

తే. తండ్రి స్థాపించి యున్న యుత్తమపదంబు
నందఁజేయు ప్రతిష్ఠల కన్నిటికిని
మెఱుఁగు పెట్టుచు నానంద ధరణిపాలుఁ
డేనిలోపమ్ము రామభూజానిదీర్చె.

చ. శ్రితజనరక్షణావధి కుశీలవసంసదమర్త్యభూజ మూ
ర్జితబలరాశి ఘోటకవశీకరణౌషధిరాజ మర్జున

ద్యుతితతకీర్తి శత్రువిజయోద్యతకేతనుఁడైన రామభూ
పతిమణి రామరాజ్యమనఁ బాలన సేసె ననర్గ ద్విరుక్తమౌ. 186

తే. తాతతండ్రుల విఖ్యాతిరీతి మిగుల
విజయపురిగాక కోర్కొండ వీడుగట్టి
సంస్కృతాంగ్లమహాకళాశాలలకును
సరిగ గానకళాశాల నిరవుకొల్పె. 187

ఉ. భావుకశీలసంపదల పట్టయి దీనదయాళుమూర్తియై
పావనరాజవంశకులపాలికయౌ లలితాకుమారికా
దేవిని బెండ్లియాడెఁ గులదీపకుఁడౌ చినరామరాజనా
మావనిపాలకుండు హృదయంబులు పాయిడి సమ్మదంబునన్. 188

చ. విజయపురాధిరాజ్యపదవిన్ గొన జ్ఞాతుల మేమెయంచు బా
హుబలు లొకకొందఱొక్క యభియోగము దేఁ బ్రవరస్వరూపము
క్కుజముగ సుబ్బరాయబుధుఁడు కాదె వకీల్లకు బోధసేసి త
ద్విజయము రామరాజ పృథివీపతికిన్ ఘటియించి నేర్పునన్. 189

క. భోజనృపు నోజవిద్యా,రాజై చినవిజయరామరాజన్యుఁడు దా
రాజకుటుంబగురుత్వభ్రా,జితుఁ గావించె పేర్మి రాయఁడుశాస్త్రిన్. 190

తే. అల్ల లలితాకుమారికయందుఁ బడసె
విజయరామావనీపరివృఢుఁడు సుతుల
నలక నారాయణాఖ్యు నారాయణాంశు
శౌర్యనిధి విజయానంద జనపతిం(?). 191

క. అందునలక నారాయణ, బృందారక విభుఁడు జనకు నొంబడి సామ్రా
జ్యందిరగైకొని ప్రజలెల్లం దనన్ జనకుఁడని తలంపఁగ నేలున్. 192

సీ. ధర్మంబు నాల్గుపాదంబుల నడపించు
సత్యసంధతకు నాశ్రయ మొసంగుఁ
గారుణ్యమును బహూకారమ్ముగా దేవ్ర
నౌదార్యమున సంతసంగ(?)
నార్జనంబునకు నగ్రాసనంబిడు యశ
స్స్ఫూర్తికి నగ్రతాంబూలమొసఁగు
ధైర్యలక్ష్మికిని గైదండయొసంగు గాం
భీర్యమ్మునకుఁ బెట్టుఁ బేరఁటంబు

తే. విజయనగరసామ్రాజ్యాభి వృద్ధిహేతు
భూతనైజావతారంబు పూసపాటి
వంశవార్ధిచంద్రుండు నై వరలు శ్రీమ
దలక నారాయణాధీశతిలక మెలమి. 19

క. భారతికిఁ బట్టు గొమ్మ ర,మారమణికిఁ బుట్టినిల్లు మారమణి కృపా
ధారకుఁ బాత్రమలక,నారాయణభూప యగ్రగణ్యనాథుం డనఁగాన్. 19

ఉ. పాయని భక్తియుక్తిఁ బరిపాలనసేయును దాత తండ్రు లా
ప్యాయన మొప్ప నిల్పిన కళాసనధర్మముల నెల్ల నిత్యని
శ్రేయసశాలురౌనటు వశీకృతవిద్యుఁడు హృద్యుఁ డల్కనా
రాయణ భూతలేంద్రుండు నిరంతర దానరమానుషంగుఁడై. 19

తే. అలక నారాయణాధీశ్వరానుజుండు
సుందరాకారుఁడు విజయానందనృపతి
హరికిశోరము కాశీపురాధిరాజ్య
సింహాపీఠం బధిష్ఠించెఁ జెలువు మీఱయ. 19

తే. విజయరామాక్ష్మాపాల విక్రమంబు
శ్రీమదానందనృపపాండవేయమహత్త
యేకవాక్యతఁ గనెనని వాకొనవొకో
నయముగ విజయానందభూపాహ్వయంబు. 19

క. విజయానందనృపాలుఁడు,విజయునియవతారమాత్ర విక్రమమున నా
గ్రజుమాటదాఁటకుండుట, గజవస్త్రధరాంఘ్రిభక్తిగాఁటపుశక్తిన్. 19

శా. అశ్వారోహణచక్రశాలకులఁ జౌదంతాస్త్రకౌశలంబు డనూ
నైశ్వర్యేందుకళాధరుం డమితార్థ రాష్ట్రేంద్ర మిమ్మావని
ద్యాశ్వేతాశ్వుఁడనన్ విరాజిలు దిశాభ్యంతర్వలత్కీర్త్యనం
తశ్వేతచ్ఛవిపుంజుఁడైనవిజయానందాదిరాజేంద్రయున్. 19

క. అవ్విజయానందనృపతి,సవ్వాసము కాశియగుట జరిగెఁ బరిణయం
బవ్విట నె యతనికిమా,తవ్వలనలభించనటు మహేంద్రవిభవమై. 20

తే. విజయ నగరీశ్వరాస్థాన విబుధు లగుట
సుబ్బరాడ్బుధముఖ్యులౌ సూరివరులు
వైభవంబున వెడలిరి వారణాసి
పురికిఁ దత్పరిణయమహంబును గనంగ. 20

ఉ. ఆసుకుమారరాట్పరిణయంబున వైభవమెల్లవర్ణనన్
జేసిన గ్రంథమా; నయినఁ జెప్పెద నుంత రమాసరస్వతుల్
చేసిరి తాండవంబు వెల చేడెలకీడుగ దేవదుంధుభుల్
మ్రోసెనుమంగళధ్వనులరూపమునన్ మహిమాలుమ్రోయఁగన్.202

ఉ. లెక్కనుమీఱు పండితు లఖండవసుంధరలోల్వదీర్చి స
మ్యక్కృతశాస్త్రవాదమహిమన్ దగుసత్కృతు లందు వేళఁ బెం
పెక్కగురుప్రసాదమున నెప్పుడువాదము లెల్లఁ దెల్పుచున్
జుక్కలలోని చంద్రుఁ డటుశోభిలె రాయఁడుశాస్త్రి వారిలోన్.203

ఉ. ముక్కు మొగంబెఱుంగని ప్రబుద్ధులు కొందఱ భేద్యమైన త
ర్వాక్కుల కడ్డదిడ్డముగ వాదముసేయ దరస్మితంబుతోఁ
జక్కగ వారిభ్రాంతులఁ బ్రశాంతిని సేసుచుట యాంచరించి యా
దిక్కయి వచ్చి మ్రొక్కె జయదేవబుధుం డల రాయసూరికిన్. 204

క. సుమనోవదనాలంకా
రము పరిభాషేందు శేఖరవ్యాఖ్యార
త్నము విజయ రచించు మహో
ద్యముఁ డాజయదేవుఁ డన నొకంతటివాఁడే. 205

శా. దాసోహమ్మని యెల్లసభ్యులను జిత్రన్యస్తరూపంబునన్
భాసిల్లంగ నొనర్చి యాబుధుఁడు సుబ్బారాయసన్మౌళి యం
దే సమ్మోహనశక్తియున్న దియొ కానీ కాశినున్నన్ని నా
శ్లాసాయంబుగఁ గొల్చుచుండుఁగద శిష్యప్రాయుఁడై నిత్యమున్.206

మ. తరమే పల్కగ సుబ్బరాయబుధుశాస్త్రజ్ఞత్వమున్ గాశికా
పురవైయాకరణౌఘమే తమమతంబున్ దూల్చి నాగేశధీ
వరు సిద్ధాంతమిదంచు నద్దమటుచూపుంజాలి దుర్భేద్యతా
స్ఫురణన్ మించు గురుప్రసాదమునకున్ జోహారు లర్పింపఁగన్.207

శా. చాటుంజాటుగఁ గూయుఁగాక బుధుఁడై శాస్త్రార్థవాదానదే
నాఁటంగాని యెదిర్చినట్టి యొకఁడైనన్ గానరాఁడే నిరా
ఘాటప్రక్రియ సుబ్బరాయబుధ దిగ్దంతిం ప్ర ముచ్ఛృంఖలం
బై తెక్కెక్కి విదల్పఁ గాశిపురసంఖ్యావత్కృతవ్యాఖ్యలన్. 208

సీ. తమపూర్వపక్షమంద విరోధమునుజూపి
మునుమున్ను యొక కొందఱను మరల్చుఁ

బైఁబడి వాక్ప్రగల్భతనూపు కొందఱు
నొకొక్కయుక్తిఁ గూర్చుండఁబెట్టు
సిద్ధాంతమున కాస సేయునట్లుగఁ గొంద
ఱను బూర్వపక్షంబుననె జయించు
సంపత్కుశాన్యవాచాటులఁ గొందఱు
నిగ్రహస్థానాది నియతినోర్చు

తే. శాస్త్రవాదనవరాత్రావ సరసమూక
లితపుదుకోటభూవరాశ్రితవిపశ్చి
దావళీసభ వీరవిహారమాచ
రించు తటి సుబ్బరాడ్బుధాగ్రేసరుండు. 20

తే. సర్వతోముఖపాండితీశాలి సుబ్బ
రాయవిబుధు నేకైకశాస్త్రప్రవీణు
లోర్చుటటులుండ నెదుటఁగూర్చుండి పెదవి
మెదలుతురె డాఁగఁ గాల్గదల్పెరుగాక. 21

చ. ఎడనెడ నాంధ్రదేశబుధు లెంతని ద్రావిడదేశపండితుల్
విడివడి దం ... చేవింబడి శీలము రామదాసు నా
యఁడు పుదుకోటభూపసచివాగ్రణి నిచ్చలుగాంచు చింత రా
యఁడు బుధమల్లవిక్రమవిహారమునన్ గడతేఱె నాఁటితోన్. 21

ఉ. నూటపదార్లనేల్వలు వినూతనరీతి దుకూలముల్ పుదు
కోటమహాప్రభుం డొసఁగఁ గోర్కె ఫలించిన మంత్రి తత్సుధీ
వాటము జేత లగ్నశుభపత్రికఁ వ్రాయఁగఁ జేయనాబుధుల్
గాటపుఁ బ్రేమతో విజయకాంతవరించె యశోంచితంబుగన్. 21

తే. ధర మహామహోపాధ్యాయ బిరుదభూషు
లెంద ఱుందురో యందఱ నెలమిఁ బిలిచి
సత్కరించు దర్భాంగరాట్పుంపు సమితి
నాంధ్రుఁడనిపించె నొక్క రాయఁడు బుధుండె. 21

క. తత్తద్దేశవిబుధు లా
మొత్తంబై వాదమునకు మొనయఁగ సభఁ బం
బెత్తగ నీయఁడు రాయఁడు
నోటముఁ దేశాస్త్రమందు నొక్కపరుసగన్. 21

ఉ. పొంగుచు నన్య దేశబుధపుంగవసంఘసమక్షమందు ద
ర్భాంగనృపాలకుం డొసఁగు రాంకవయుగ్మము నూఱునారులున్
బంగరుభూషలున్ గొనుచు వచ్చి ముదంబున సుబ్బరాట్సుధీ
పుంగవుఁ డాంధ్రదేశ యశమున్ నిలిపెన్ గద నింగిముట్టఁగన్. 215

మ. యువకుం డౌతఱి సుబ్బరాడ్బుధవరుం డుర్లామువిద్వత్సభన్
వివిధస్థానసమాగతాఖిలసుధీ బృందంబు నిర్జించి పా
టవమున్ జూపి పరీక్షకాధికృతిఁ గొంటన్ స్వర్ణవర్ణంబులన్
స్తవరూపంబుగ వ్రాసిపాడెదరు తత్రత్యుల్ జనుల్ నేఁటికిన్. 216

మ. ఒకయుర్లా మననేల పీఠపురసూరోర్వీశ్వరాస్థానవా
ర్షికసన్మానపదీబుభూషువిబుధాగ్రియాత్తసత్తాపరీ
క్షకుఁడై మించఁడు కాంచఁడో తదధిరాజన్యార్పితామోదపూ
ర్వక సన్మానము వృద్ధుఁడయ్యు నతఁ డౌరా నిన్న మొన్నంటిలో. 217

సీ. శాస్త్రసంతానవృక్షములు పెంపార నం
దనవనమ్ముగ నిజాస్థాన మొసఁగి
యాంధ్రనిఘంటు రత్నావతారమునకుఁ
బృథుచక్రవర్తియై పేరొసంగి
బిద్యేమకుటమూన్చి పెంచికళాశాల
రక్షకంబుగను దోర్దండ మొసఁగి
కవితావిలాసినీ వివిధభావములకా
శ్రయముగా సలలితాశయ మొసంగి

తే. అలరు రావుకులాబ్ధినీహారకిరణుఁ
డైన సూర్యమహీపతి యాదరణము
పూర్ణముగఁ గాంచె రాయఁడు బుధవరేణ్యుఁ
డాశ్రయహాశ్రయులకు సమత్వాప్తి మెఱయ. 218

మ. నిజమాతృష్వసృపుత్రుఁడున్ వినయసంతేవాసి మాకున్ గురుం
డజరప్రజ్ఞుఁడు శబ్దశాస్త్రనికషంబౌ సూర్యనారాయణా
ఖ్యజగన్మాన్యచరిత్రుఁ బీఠపురభూపాస్థానవిద్వాంసుఁ జే
సిజనుల్ మెచ్చఁగఁ దత్పరీక్షకతఁ బూన్చెన్ యావద్రాజ్యంబుగాన్. 219

మ. తన నిర్మించిన ధర్మశాస్త్రమును సొంతంబొప్పుగా దిద్ది యి
చ్చిన శ్రీరాయఁడుశాస్త్రి నేల్వలయశశ్శ్రీఁగప్పి; పోఁజెప్పి ప్రా

_క్తనమౌ వైష్ణవమన్మహాలెము జమీందారుండు జోగాహ్వయు
డనఘుస్వార్థమతస్థుఁడై భ్రమరకీటారూఢిఁ బెంపారఁడే. 2

సీ. విజయపురావనీ విభుమోతిమహాలున
కాతతంబు మెఱుంగు పూఁతవెట్టి
పర్కాంగభూమింద్ర దంతిసంతతిసురే
భములుగా నింద్రజాలము నొనర్చి
పురుకోట నరనాథు ముక్తాఫలస్ఫూర్త
ధవళాతపత్త్రరు_క్తతులదిద్ది
బొబ్బిలి జనపాల పురుపటాతువెల్లవిం
జామరంబుతోడ సామునేసి

తే. పీఠపుర రాజపుంగవ పృథులవజ్ర
ముకుటరుచిమండలమునే_స్తమునకుఁ బిలిచి
ధరణిఁ గందుకమటు చేతఁదాల్చి యాడు
సుబ్బరాయ బుధేంద్ర యశోలతాంగి. 2[illegible]

శా. కాంచీపట్టణమందుమిశ్రన్నిఖిలసంఖ్యావన్మహాసంసద
భ్యంచద్ధర్మవినిర్ణయానకసరస్యాక్తిక్రమాత్మీయవా
క్సం[illegible]ాంతరితాన్యపండితవిదగ్ధస్వా_ర్తరాద్ధాంతుఁడై
నిం[illegible] రాయఁడుశాస్త్రికీర్తిసితకాంతిన్ లోకముల్ తెల్లబోన్. 22

క. కాంచిన్ గీర్త్యంబుమధ్యనుఁ
గాంచిగ రాయఁడు బుధుండు ఘటియించె నచ
శ్చంచన్నైపుణిఁ బండిత
పంచాస్యులసభను బ్రాడ్వివాకుండగుచున్. 22

ఉ. వాలుచుఁ గాశియందఖిలభారతదేశధరామరేంద్ర స
మ్మేళనమైన యత్తఱి నమేయతరప్రతిభా_ప్తిధర్మముల్
చాలనరేసి సర్వబుధసమ్మతమౌగతి నిర్ణయించి యు
ద్వేలయశంబు చేకొనియె ధీరుఁడు రాయఁడుశాస్త్రి హేలగన్. 22

ఉ. రాజమహేంద్రపట్టననగరంబునఁగూడిన శ్రౌతమార్గవి
ద్రాజులగోష్ఠిఁ బొల్గొని వదావదశేఖరుఁడై శ్రుతిస్మృతి
భ్రాజితధర్మముల్ దెలిపి వత్సరముల్ గడువిచ్చె మధ్వచో
రాజి జయింపుఁ డాయనుచు రాయఁడుశాస్త్రి విపక్షకోటికిన్. 22

చ. బ్రదికితి మంచు నత్తఱి విపక్షులు పోయినపోకె కాని యిం
తదనుక నొక్కఁడైన స్వమతంబు నెలార్పను సుబ్బరాయకో
విదుమతముం గలంపఁ బెదవిం గదలింప; రసూయ లేక కా
దది శమమూనికా దరయ నద్దియ సాధ్యమభేద్యమై సుఁడీ. 226

క. ఏకపక్షవాదమునకటు,డీకొని వాదించి ప్రతిఘటించినవారిం
మూకులఁ జేసిన రాయసు,ధీకౌశలమపుడు సభ నుతింప దెబహుతన్. 227

ఉ. భాసుర వేదసంపదకు బ్రహ్మావతారము కోపమందు దు
ర్వాసుఁడు నైన ముక్కవలి బ్రహ్మావధానుల యట్టిఁడే యుప
న్యాసము నాలకించి వినయంబున రాయఁడుశాస్త్రి సన్నుతుల్
సేసె ననంగ నాఁ డెవఁడు సేయఁడు తత్సభలోనివారిలోన్. 228

శా. 'జ్యోతిశ్శాస్త్రరహోవిదావళి యొకప్పుంగా దెకైవారముల్
'తాతా' రాయఁడుశాస్త్రి యద్భుతపడి వైదగ్ధిం సభాధ్యక్షు త
చ్చేతోవక్రత లెంచి చూపుచును దృక్సిద్ధాంత మంగీకృతం
బౌ తీర్పాన్చె విశాఖపట్టనమునం' దంచుం ముదం బందుచున్. 229

శా. అధ్యక్షుచ్ఛల మెల్లబైటనిడి న్యాయం బూన్ప నేఁడీసభం
మాధ్యస్థ్యమ్ము వహించు రాయబుధు నెన్నం సాధ్యమే సర్వవి
ద్యాధ్యక్షుం డని జగ్గరాట్ప్రభుఁ డనర్ఘార్ఘాంకితుం జేసెఁ ద
త్సాధ్యంబైన యశోంకితంబున స్వగోత్రం బంకితంబౌ నటుల్. 230

చ. 'సరసకవీంద్రచంద్రులు విచక్షణశేఖరు లెల్లరుం విక
స్వరనయనంబులం గనుచు వాఙ్ముఖముం విన నాంధ్రసాహితీ
పరిషదధీశ్వరత్వమున భాసిలె రాయఁడుశాస్త్రి యొక్క వ
త్సర'మన నాంధ్రుఁ డాయితఁడు ద్రావిడుఁ డాయని యేలయెన్నఁగన్. 231

చ. "చిఱుతతనంబునుండి పరిశీలనపూర్వము సంస్కృతంబునే
గఱచిన ద్రావిడుండె యెఱుఁగంగలఁడే తెలుఁగు" గన్నవార ల
చ్చెరువడ సుబ్బరాడ్బుధుఁడు సేసెఁ బ్రయోగము నాంధ్రసాహితీ
పరిషదధీశుఁడై నతఁడెఁ బాండితి మెచ్చుకొనంగ వెలుంగునన్. 232

ఉ. చాలన సేసి విశ్వము విచక్షణశాఖని సుబ్బరాయధీ
శాలిఁ ద్రివారముం దలచు జాణను జెన్నపురంపువిశ్వవి
ద్యాలయకాంతఁ గాదని నిజాభికు నాబుధు నాంధ్రవిశ్వవి
ద్యాలయఖండితాంగన భుజాంతరపంజర బద్ధఁ జేయదే. 233

శా. ద్వైతస్వాములు శంకరార్యుని వదద్వైతంబు నిందించు చ
ద్వైతంబే నటుచాటుటల్ గని తదౌద్ధత్యంబుఁ దద్వాంచనా
చాతుర్యంబును వెల్లడించి విజయశ్రీ మాన్వి శ్రీశంకర
ఖ్యాతిన్ దన్మతకీర్తి రాయబుధుఁ డౌరా నిల్పెఁ బూర్వస్థితిన్. 234

తే. తా నొకండ చాలునాఁటి వాదమునకైన
నరసిహారం బఁటిపామునైనఁ బెద్ద
గట్టితోఁ గొట్టఁదగునంచుఁ గప్పువడిన
యాంధ్రదేశశక్తియు బయలగు నటంచు. 235

శా. మల్లుం డాతఁడు తర్కశాస్త్రమున మీమాంసాద్వయిన్ శాంబరీ
భిల్లుం డీతఁ డటంచుఁ బీఠపురపృథ్వీనాయకాస్థానవి
ద్వల్లేఖర్షభులన్ నృసింహవిబుధ ద్వంద్వంబు రప్పించి త
ద్వాల్లభ్యంబునఁ దా నమోఘుఁడయి ద్వైతస్వామితోఁ డీకొనెన్. 236

ఉ. వాదకథాధురంధరుఁ డపారవివేచనపాటవుండు శ్రీ
పాదనృసింహశాస్త్రి యొకపాటి బుధుండె కో రామశాస్త్రికిన్
సోదరుఁడున్ దదీయ విజయంబులఁ దర్కము నెల్లఁ గొన్న మే
దోదధి తత్స[illegible] గనఁగ నూహాలోనస్ఫుట శుష్కతర్కముల్. 237

శా. గంగోత్తుంగత[illegible]గసంఘుఘుంఘుమాకారవాకల్పోక్తిప్రౌఢి చిత్రిఁ గ్ర
న్వంగారాలం[illegible]భంగిస్మై నుభయ మీమాంసాంతరంగమ్ములు
ప్పొంగన్ శిష్యులకుం గనంబఱుచు సంపూర్ణప్రభాపూర్ణ సుతిం
పంగా శక్యమె యెందునూరినరసింహప్రాజ్ఞు సర్వజ్ఞునిన్. 238

తే. ఒక్కరొక్కరె జగమొక్క చక్కనిడఁగఁ
జాలెడు త్రిమూర్తు లేకమై సభ వసింప
నా త్రిమూర్తులె మూఁగలై యుడుగువార
నంగమానియుఁ గాఁడె సన్యాసి యొకఁడు. 239

క. అరసి సవరించి శిష్యుల
కఱపొరయని కరణిఁ గఱపె నలరసగంగా
ధరమును ధ్వన్యాలోకము
మఱి వ్యక్తివివేకమును సమన్వయకరుఁడై. 240

తే. ఒప్పులను జెప్పు టొకయెత్తు తప్పులరసి
రొప్పు టొకయెత్తు నయ్యెఛాత్రులకలంక్రి

యాగమగ్రంథములఁ జెప్పునపుడు రాయ
బుధున కాంధ్రావనీ నూత్న భూషణముగ. 241

సీ. అల యలంకారశాస్త్రావతంసములు వ్య
క్తివివేకముఖకృతి కీలకములుఁ
బూర్వమీమాంసోక్తి మూర్ధన్యభాట్టర
హస్యాదికృతుల రహస్యములును
న్యాయవిజ్ఞానచూడాయితం బగుకుసు
మాంజలికృతి నిగూఢాశయములు
వ్యాకరణాగమావధిసీమమైన మం
జూషామహాగ్రంథ శుద్ధరూప

తే. మఖిలము గ్రహించి శిష్యుల కలవరించి
యాంధ్రదేశంబు భరతఖండావతంస
దీప్తి మెఱయ నొనర్చిన తీర్థకరుఁడ
నంగ రాయఁడుశాస్త్రి నెన్నంగఁ దరమె. 242

తే. అన్వయింపని గ్రంథమం చఖిలశాస్త్ర
చయమునను లేని రాయఁడుశాస్త్రికే య
నన్వయము దెచ్చి ముడిపెట్టె నౌర యయ్య
లంక్రియాగమ మదియేమి లక్షణంబొ. 243

సీ. సాధించె ననితర సాధ్యమౌ శాస్త్రచ
తుష్కవిజ్ఞానమ్ముఁ బుష్కలముగ
బోధించె భాష్యాంతముగఁ బాణినీయమ్ము
శతసహస్రాదికచ్ఛాత్రతతికి
వేధించె వ్యాఖ్యానవితతులఁ దలపెత్తి
కోనీక పండితంమానిమానుల
బాధించె దశదిశాభామలఁ గీర్తని
ర్పూరంపుఁ బుటికలమోవ నెత్తి

తే. సేతు శీతాచలాంతరక్షితినిఖాత
బహుజయస్తంభ ఘంటారవములఁ ద్రిమ్ముని
దేవతార్చ లొనర్చెడి దీక్ష నెఱపె
ఘనుఁడు శ్రీసుబ్బరాడ్బుధాఖండలుండు. 244

ఉ. శ్రీయుత **సుబ్బ**రాయకృతి శీతకరాదిమశిష్యసూర్యనా
రాయణశాస్త్రి శిష్యనివహంబు చతుర్విధమూర్తియై యుపా
ధ్యాయపదంబుఁ బూని సతతంబును వ్యాకరణంబుచే నసం
ఖ్యేయము శిష్యరాజిఁ దని యింతురు నల్దెస భాసమానులై. 2

తే. మద్దు[illegible]ండు సర్వేశధీమంతుఁ డాంజ
నేయబుధుఁడు సుబ్రహ్మణ్యధీయుతుండు
వేంకటేశ్వరబుధుఁ డనవెలసి రెలమి
సూర్యనారాయణబుధు శిష్యులు నలువురు. 24

క. శాఖోపశాఖలుగ ని,వ్వైఖరి శ్రీసూర్యబుధునివంశము విద్యా
రేఖ దలిర్పఁగ సాగెను, మేఖఁ వ్యాపించుచుండె మేదిని మగుడన్. 24

ఉ. వ్యాకరణామరాంగఁ బ్రపంచంబో సరించి గడించి మించి ము
ప్పోకల నాంధ్రదేశము నపూర్వవిధంబుగ వెల్లిగొల్పు సు
శ్లోకు సుమేధసున్ మృదువచోనిధిసాధుభగీరథున్ నమో
వాకపురస్సరంబు తలఁతం బగు మద్గురురాట్సుశిష్యునిన్. 248

క. గాయత్రీమంత్రరాజము
రాయఁడు [illegible] ధ్యాహ్వయాంకితంబులె శబ్దా
మ్నాయము గఅపుటయె తపము
గేయము అవ్యశమ యాభగీరథసుధికిన్. 249

తే. హస్తములు గట్టుకొని వృష్టి యానులందు
నిలిపి నిలుచుండు కొకొని నేటికైన
రాయబుధునకు నెదురాడఁడే గురుడు భ
గీరథబుధుండు గురుభక్తవారిరాశి. 250

చ. ఉడుగణవాలుకాకణము లుంహా యొనర్చు గను లెనిగూర్చి లె
క్కిడ నగుఁగాని శక్యమగునేమి భగీరథశాస్త్రి శిష్యులై
పుడమిఁ జరించునట్టి బుధపుంగవులన్ గవులన్ గణింపఁగాఁ
గడఁగఁ బరార్థసంఖ్యయు సగంబుసగంబుగఁ జాలఁజాలదో. 251

క. స్థాలీపులాకమగున,న్నాళి భగీరథుచరిత్ర మద్వచనము; లా
లీలనె [illegible]ద్బుధశిష్యుల, కోలి భగీరథబుధుండు సుకులతిలక**మా**. 252

ఉ. రాయఁడుశాస్త్రిశిష్యులపరంపరలన్ గణుతింపఁ బూనుచో
వేయిమొగంబులున్న ఫణివేసరి గాసిలు వ్రాయఁబూనుచో

వేయికరంబులున్న రవి వేసరిగాసిలు నన్ననొక్కమో
మై యిరుగేలునై యలరు నయ్యల కయ్యది యెట్లుసాధ్యమా. 253

వ. కడుపెంపు విద్యలెల్లెడ నఖండయశోధనముల్ ధనమ్ములె
య్యెడ నిజశిష్యశిష్యులు నహీనకళానిధులై విధేయులై
యుడుగక కొల్చుసంతతుల నొప్పెడు రాయఁడుశాస్త్రి భాగ్యమె
య్యెడ బుధుఁ డెవ్వఁడేని గనెనే కనఁగాఁ గలఁడే తలంపఁగన్. 254

క. సంతానము శిష్యమణీ,సంతానమ్మును దదీయ సంతానములి
ట్లింతయు సేవింపయశ,స్సంతతితో సుబ్బరాయశాస్త్రియలసుతన్. 255

సీ. కౌముదీసుకుమార కాంతికందళబృంద
పశ్యతోహరకీర్తి భారవాహుఁ
డిందుశేఖరపదాస్పందసద్భక్తిమం
జూషాయమాణ ధీ శోభితుండు
బాభాష్యమాణపద్వచనదేవభ్రాంతి
కారివాఙ్ముఖ చమత్కారజలధి
కాశికాపండితాఖండలవినుతవి
జ్ఞత్వహేతుగురుప్రసాదసుకృతి

తే. సకలతంత్రస్వతంత్రుఁ డత్యకుటిలాధ్వ
తర్కనిధినిష్కళంక తాతానులాంబు
నిధి కళానిధి సుబ్బరాట్సుధి వెలుంగుఁ
గాత శిష్యప్రశిష్యసంఘములతోడ. 256

క శ్రీమదలక నారాయణ
భూమీంద్ర గజేంద్రచంద్ర పూజితుఁ డగు చి
ట్లే మఱొక షష్టిపూర్తి మ
హామహముగ సుబ్బరాణ్మహామహుఁ డొందున్. 257

గద్య. ఇది గురుకరుణాసమాసాదితకవితా వెంపరాలసూర్యనారాయణ
శాస్త్రిరచితమైన శ్రీరాయఁడుశాస్త్రియశశ్చంద్రిక యనుకృతి
సర్వము సమాప్తము.



చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
వావిళ్ల ప్రెస్సున ముద్రితము—1935.